ఈనాడు
శ్రీకాకుళం

శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16 పేజీలు



పోలీసుల రాకతో పరుగెడుతున్న జనం

పనుల్లో వేగం.. ఆ చెంతే ఉద్వేగం!!

● నిర్వాసితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

● భద్రత నడుమ జలాశయం పనులు ● అధికారుల తీరుపై నిర్వాసితుల ఆగ్రహం

చుట్టూ పోలీసులు... మధ్యలో యంత్రాలు... వంశధార జలాశయం పనులు అలా...అలా సాగిపోతున్నాయి!
మరో వైపు... తమ డిమాండ్లు నెరవేర్చకుండా ఎలా చేస్తారనే ప్రశ్నలూ
నిర్వాసితుల నుంచి వస్తున్నాయి!
అధికారులతో శాంతియుతంగా చర్చించుకొని పరిష్కరించుకోవాలని పోలీసులు స్పష్టం చేస్తున్నారు!
ఈ క్రమంలో గురువారం జరిగిన ఘటనలతో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు!!

హిరమండలం, న్యూస్‌టుడే

'వంశధార' నిర్వాసిత గ్రామాల్లో ఉద్వేగ వాతావరణం నెలకొంది. గురువారం ఉదయం గార్లపాడు, చిన్నకొల్లివలస గ్రామాల రహదారి వద్ద పోలీసులను భారీగా మోహరించారు. ఉదయం 10 గంటల సమయంలో ఆర్డీవో ఆర్. గున్నయ్య, తహసీల్దార్ ఎం. కాళీ ప్రసాద్, ఈఈ ఎంఏ సీతారామనాయుడులు ఆయా గ్రామాలకు వెళ్లే రహదారి ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న వంశధార జలాశయం (మిగతా 6వ పేజీలో)



పోలీసుల పహారా నడుమ సాగుతున్న పనులు

ఆదిత్యాలయంలో అంతేనా!!

● హుండీ ఆదాయం లెక్కింపులో చేతివాటం

● ఇన్నాళ్లూ...గుర్తించలేని అధికారులు, సిబ్బంది

● ఆ నలుగురి కోసం రంగంలోకి పోలీసుల

అరసవల్లి, న్యూస్‌టుడే

అరసవల్లిలో హుండీ ఆదాయ లెక్కింపు..
చుట్టూ ఆలయ సిబ్బంది
ఆపై...కొందరు అధికారులు
నిఘా కోసం ఉంచిన సీసీ కెమెరాలు
అయినా...ఆ నలుగురు చేతి వాటం చూపారు!
విషయం బయటపడినా...అక్కడి నుంచి పంపించేశారు!
చివరికి పోలీసులకు తెలియటంతో వారు విచారణకు రంగంలోకి దిగారు!! రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి సన్నిధిలో ఇంతటి వ్యవహారం (మిగతా 6వ పేజీలో)



సీసీ పుటేజీలో లెక్కింపు దృశ్యం

చేనేత గుండెల్లో గుబులు



● 'చేనేత పార్కు' హామీతో ఊరించారు. ● స్థల ఎంపికలో ఎడతెగని జాప్యం

● రూ.25 కోట్లు మంజూరు చేసినా పడని ముందడుగు

● ఇలా అయితే...నేతన్నల తల రాత మారేనా?

ఆ ప్రకటన...
చేనేత కార్మికుల కళ్లల్లో వెలుగు తెచ్చింది!
తమ బతుకులను రంగుల్లో
ఊహించుకునేలా చేసింది
మారబోయే తలరాత కళ్లముందు
కనిపించింది
ప్రస్తుత కష్టాలు తీరినట్లేనని భావించారు...
రోజులు గడిస్తే...నెమ్మదిగా
వాస్తవం బోధపడింది!!
ప్రతి చేనేత కార్మికుని గుండె బాధ పడింది!!

ఈనాడు – శ్రీకాకుళం

చేనేత పార్కు నిర్మాణానికి స్థల ఎంపిక ప్రక్రియ కొలిక్కి రావటం లేదు. పొందూరు ఖద్దరు ప్రపంచ ప్రసిద్ధి. కాలక్రమంలో నైపుణ్య కార్మికులు మరుగున పడిపోతున్నారు. జీవన భృతి కోసం పొట్ట చేతపట్టుకుని ఇతర వృత్తులకు మళ్లుతున్నారు. ప్రఖ్యాతి చెందిన ఖాదీ ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ ముందుకు కదిలారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పరిస్థితిని వివరించారు. తన నియోజకవర్గ పరిధిలోని పొందూరుకు 'చేనేత పార్కు'ను మంజూరు చేయించుకున్నారు. ప్రభుత్వం ఇందుకు రూ. 25 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఆ తరువాత పరిస్థితి ఏమాత్రం ముందుకు సాగటం లేదు. ప్రాథమికంగా అనుకున్న స్థలాలను పరిశీలించటం మినహా ప్రగతి లేదు.

ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోని పొందూరు ప్రాంతానికి చేనేత పార్కు మంజూరైనా... పరిసర మండలాల్లోని నైపుణ్యం కలిగిన చేనేత కార్మికులందరికీ దీని ద్వారా ఉపాధి దక్కుతుంది. మొత్తం 500 మంది కార్మికులకు ఉపయోగపడేలా ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. వారందరికీ ఇళ్ల మంజూరుతో పాటు.. అధునా తన మగ్గాలను కూడా (మిగతా 6వ పేజీలో)



ఇసుక ధరలు నిర్ణయం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం-2017 ప్రకారం జిల్లాలో వివిధ రీచ్‌ల నుంచి తరలించే ఇసుకకు జిల్లా ఇసుక కమిటీ ధరలు నిర్ణయించింది. వాహన యజమానులు ఇసుక కొనుగోలుదారుల నుంచి ఏ మేరకు ధరలు వసూలు చేయాలనే విషయమై స్పష్టత ఇచ్చింది. ఇసుక (మిగతా 6వ పేజీలో)

గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వర్ణోత్సవాల్లో భాగంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు పోటీలు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు నెల 6వ తేదీన పాఠశాల స్థాయిలో, 13 న మండల స్థాయిలో, 27న జిల్లాస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలు నవంబరు నెల 11 నుంచి 12 వరకు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులకు 8 రకాల అంశాలపై గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మూడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. పాఠశాల స్థాయిలో సబ్‌జూనియర్స్ (4వ తరగతి నుంచి 5 వరకు), జూనియర్స్ (6, 7 తరగతులు) సీనియర్లు 8, 9, 10 తరగతుల వారీగా మూడుస్థాయిలో పోటీలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలకు రూ.50 వేలు విలువ పుస్తకాలు, రెండో బహుమతిగా రూ.25 వేలు విలువ గల పుస్తకాలు, మూడో బహుమతిగా రూ.10 వేలు విలువ చేసే పుస్తకాలు బహుమతులుగా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. వివిధ స్థాయిల్లో గెలుపొందిన ఉపాధ్యాయులకు ఫ్రీలోడెడ్ టాబ్లెట్ పీసీలు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రదానం చేస్తారని వివరించారు.

జూన్ 30.. దేశవ్యాప్తంగా జీఎస్టీ సంచలనం అయితే, అదే సమయంలో రాష్ట్ర సరిహద్దులలో తనిఖీ కేంద్రాల ఎత్తివేత మరో కలకలం. ఇదెలావున్నా లారీ యజమానులు, డ్రైవర్లు మాత్రం దీన్ని స్వాగతించారు. కేంద్రం ఎత్తివేతతో ఇక్కడ ఉండే వివిధ శాఖల సిబ్బంది మరోచోట విధులకు వెళ్లినా, ఈ గేటునే ఆశ్రయించి పరోక్షంగా బతుకు ఈడుస్తున్నవారు మాత్రం విలవిల్లాడారు. చెక్‌పోస్టు ప్రాంగణంలో కొద్ది స్థలాన్ని కొనుగోలు చేసుకుని, దుఖాణాలు పెట్టుకొన్న పలువురు ప్రభుత్వ నిర్ణయంతో వీధినపడ్డారు. వారి పరిస్థితి అలా ఉంచితే.. చెక్‌పోస్టులో ఉన్న వాణిజ్య పన్నులశాఖ కార్యాలయాన్ని ఎత్తివేసినా, దాంతోపాటు ఉండే మిగిలిన శాఖలు మాత్రం ఏదోరూపంలో తనిఖీలు చేపడుతున్నాయి


గతంలో ఉండే చికిటిపేట గేటు.. నిర్మానుష్యంగా మారి

ఏం వెళ్తున్నా... ఆపేవారు లేరు... అడిగేవారు లేరు..!

- చెక్‌పోస్టు గేటు ఎత్తివేతతో ఎన్ని మార్పులో?
- తాత్కాలిక షెడ్లలోనే రవాణా, అటవీ సిబ్బంది
- దళారులు లేక పెరిగిన ప్రభుత్వ ఆదాయం

(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

వారికి ఒక మార్గం సూచించేలా రవాణాశాఖ విభాగం ఇక్కడే ఉంది. పాత భవనంలోనే షిఫ్టుల వారీగా మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో వీరు మాత్రమే ఉంటే సరిపోయేది. ఇప్పుడు జాతీయరహదారిపై తమ సిబ్బందిని కూడా ఉంచాల్సిన పరిస్థితి. ఆంధ్రా, ఒడిశా సరిహద్దు చెక్‌పోస్టులు ఎత్తివేశారని ప్రచారం జరగడంతో, వాహన చోదకులు తమ లారీలను ఆపకుండా జోరుగా ముందుకుసాగిపోతున్నారు. రవాణా శాఖ కార్యాలయం పక్కనే అటవీశాఖ ఓ విభాగాన్ని ఏర్పాటుచేసింది. ఈ శాఖ అధికారులు కలప, అటవీ వస్తువుల రవాణాపైనే దృష్టి సారిస్తున్నారు. గతంలో చెక్‌పోస్టు యార్డులోనే ఒక బడ్డీకొట్టును ఈ విభాగం కోసం నిర్వహించుకునేవారు. ఇక వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు మాత్రం టోల్‌గేటు సమీపంలో సంచార వాహనంతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. పచ్చి సరకులతో వెళ్లే వాహనాలు, వ్యవసాయ ఉత్పత్తులకు ఈ అధికారులు పన్ను వేస్తున్నారు. గతంలో వాణిజ్య పన్నుల శాఖ 4శాతం, వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఒక శాతం పన్ను చెల్లింపులు యథాప్రకారం జరిగిపోయేవి. ఇప్పుడు ఇక్కడ వా.ప.శాఖ లేకపోవడంతో తమకు రావల్సిన ఒకశాతం కోసం ఇలా తనిఖీలు చేపడుతున్నారు.


పాత భవనంలోనే ప్రస్తుతం రవాణాశాఖ తనిఖీలు

తగ్గిన వాహనాల రాకపోకలు : ఇటీవల కాలంలో జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనాల సంఖ్య తగ్గింది. గతంలో రోజుకు 3వేల వరకు సరకు వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, ఇప్పుడు ఆ సంఖ్య 2వేలకు తగ్గింది. దీనికి కారణం జీఎస్టీ. దీని పర్యవసానం తెలియక పరిశ్రమలు, వ్యాపారులు సరకు లావాదేవీలను పూర్తిగా తగ్గించేశారు. దాంతో లారీల సంఖ్య తగ్గిపోయాయి. అయినా రవాణాశాఖ ఆదాయం గతేడాది జులై కన్నా ఈ ఏడాది జులైలో పెరగింది. గతేడాది జులై 31 నాటికి రూ.1.30 కోట్ల ఆదాయం సమకూరగా, ఈ ఏడాది ఇప్పటికే రూ.1.36కోట్లు వచ్చింది. ఇటు వాహనాలు తగ్గాయి. మరోవైపు సక్రమంగా వాహన తనిఖీలను చేపట్టలేని ఇబ్బందికర పరిస్థితిలో రవాణా శాఖ ఉంది. అయినా రూ.6లక్షల ఆదాయం పెరగడమేమిటని కొందరు ఆశ్చర్యపోతున్నారు. దీనికి కారణం ఏమంటే గతంలో వాహన చోదకుడికి, అధికారికి మధ్య దళారీ ఉండేవాడు. వాడు కొంత వెనకేసుకోగా, మిగిలిందే ప్రభుత్వానికి చేరేది. ఇప్పుడు ఆ దళారీ వ్యవస్థ కూడా లేకపోవడంతో అటు వాహన చోదకుడు అధిక ఖర్చు నుంచి తప్పించుకోగా, ప్రభుత్వానికి అదనపు ఆదాయం లభిస్తోంది.

తనిఖీలకూ రవాణశాఖ మంగళం? : ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోను ఆన్‌లైన్ వ్యవస్థ ఉండడం, ఇంకా సరిహద్దులలో తనిఖీలు ఎందుకని భావించిన ప్రభుత్వం సరిహద్దులో గేట్లను ఎత్తివేసింది. దీంతో వాహన చోదకుడు ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రాల పర్మిట్లు, ఇతర అనుమతులు సులువుగా పొందుతున్నారు. ఇదికూడా లేకుంటే, మధ్యలో తనిఖీలలో భారీగా పన్నులు, అపరాధరుసుం వడ్డన పడుతుంది. కనుక ప్రతీ వాహన చోదకుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌ను ఉపయోగించుకుంటాడని, ఈ పరిస్థితిలో సరిహద్దులలో ఉన్న తనిఖీ కేంద్రాలను ఎత్తివేయడంతో భారం తగ్గుతుందన్న విషయంపై ఒక నివేదిక ప్రభుత్వానికి చేరింది. అయితే అదింకా పరిశీలనలోనే ఉంది. కొద్దిరోజుల్లోనే దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చునని, అప్పుడు సరిహద్దులో ఎర్రజెండా ఉండదని రవాణాశాఖ అధికారి ఒకరు పేర్కొనడం విశేషం.



పిల్లలకు ఇచ్చే గుడ్లు పక్కదారి..!

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పౌష్టికాహారలోపంతో అల్లాడుతున్న చిన్నారులకు కనీసం ఓ గుడ్డు అయినా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించి ఆయా అంగన్వాడీ కేంద్రాలకు పంపుతున్న కోడిగుడ్లు పక్కదారి పడుతున్నాయి. ఇందుకు నిదర్శనం ఇదిగో ఇలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రతో ఉన్న గుడ్లు. ఈ విషయాన్ని గుర్తించి వాటిపై స్టాంప్ వేసి పంపుతున్నా అక్రమార్కులు ఏ మాత్రం భయపడకుండా బహిరంగ మార్కెట్‌లో వీటిని తక్కువ ధరకే అమ్మేస్తున్నారు. పర్లాఖెముండి 6వ వార్డు సేరిమాదివీధిలో గురువారం ఓ వ్యక్తి వాటిని రూ.2.50కే అమ్మేస్తుండటం కన్పించింది. బహిరంగ మార్కెట్‌లో గుడ్డు ధర రూ.4 ఉండటంతో ప్రజలు వీటిని కొనేందుకు పోటీపడుతున్నారు. గుడ్డుపై ఐ.సి.డి.ఎస్., ఎం.డి.ఎం., ఎ.పి. అని స్టాంపు ఉంది. ఇటీవల రాష్ట్ర సరిహద్దులో నెలకొల్పిన చెక్‌పోస్టులను తీసివేయడంతో గంజాయి, గుడుంబాల వంటివే కాకుండా ఇదిగో ఇలా చిన్నారులకు ఇచ్చే గుడ్లు వంటివాటిని పక్కదారి పట్టిస్తున్నారు అని చెప్పడానికి ఈ చిత్రమే ఓ నిదర్శనం.

అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి


ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు యువజన సంఘాలను సమన్వయం చేస్తూ పని చేసి గ్రామాల్లో అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని వయోజవిద్య ఏవో వావిలిపల్లి జగన్నాథనాయుడు అన్నారు. ఎచ్చెర్ల మండలం చిలకపాలెం సమీపంలోని శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆయన వయోజనవిద్య, అక్షరాస్యత పెంపు, డ్వాక్రా సంఘాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వయోజనవిద్యలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు దీని లక్ష్యం, వలంటీర్ల పాత్ర అనే అంశంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా సమన్వయకర్త కె.వి.రమణ, కార్యక్రమం ఇన్‌ఛార్జి ఆచార్య డి.విష్ణుమూర్తి, ఐదు జిల్లాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

తెరుచుకున్న ల్యాప్‌ట్యాప్‌లు

ఈనాడు కథనానికి స్పందన

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వావిలపల్లిపేట వద్ద గల ఆదర్శ పాఠశాలలో మాస్‌మీడియా ఒకేషనల్ కోర్సుకు సంబంధించి ప్రభుత్వం అందజేసిన ల్యాప్‌ట్యాప్‌లలో గురువారం 2డి, 3డి సాఫ్ట్‌వేర్‌ను లోడ్ చేసినట్లు ప్రిన్సిపల్ ఐ.మార్తాతిలకం తెలిపారు. ఈ నెల 9వ తేదీన పాఠశాలకు వచ్చిన ల్యాప్‌ట్యాప్‌లు విద్యార్థుల వినియోగానికి నోచుకోక మూలన పడి ఉండటంపై 'ల్యాప్‌ట్యాప్‌లకు మోక్షం కలిగేనా..!' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించారు. ల్యాప్‌ట్యాప్‌లలో అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను లోడు చేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆమెతో పాటు మాస్‌మీడియా ఉపాధ్యాయిని అరుణకుమారి ఉన్నారు.


ల్యాప్‌ట్యాప్‌లలో సాఫ్ట్‌వేర్‌ను లోడ్ చేస్తున్న దృశ్యం



పాగిరి ప్రాథమికోన్నత పాఠశాల మైదానం పనులు పరిశీలిస్తున్న అధికారులు

ఒక్కొక్క నిర్మాణానికి రూ.5 లక్షలు

ఒక్కో మైదానం నిర్మాణానికి అయిదు లక్షల రూపాయల చొప్పున మొత్తం 370 మైదానాలు ఏర్పాటు కానున్నాయి. టెండర్లు కొన్నింటికి పూర్తయ్యాయి. కొన్ని ప్రతిపాదన దశలో ఉన్నాయి. మొత్తం 217 మైదానాలకు సంబంధించిన పనులకు సంబంధించి అంచనాలు ఖరారయ్యాయి. ఇప్పటికే 47 మైదానాల పనులు మంజూరయ్యాయి. నాలుగు చోట్ల మైదానాల పనులు ప్రారంభమయ్యాయి. ఇవి పూర్తైతే పాఠశాల విద్య బలోపేతం కావడమే కాక మట్టిలో మాణిక్యాలను వెలికితీయవచ్చు. మరిన్ని పతకాలను జిల్లా క్రీడాకారులు సొంతం చేసుకునే వీలుంటుంది. గ్రామీణ క్రీడలకు ఊతం దక్కుతుందని శిక్షకులు అభిప్రాయపడుతున్నారు. వీటి రాకతో వ్యాయామోపాధ్యాయుల దగ్గర నుంచి విద్యార్థులు మరిన్ని మెలకువలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుంది. జి.సిగడాం, పొగిరి, సంతకవిటి, రాజాం ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయి. రానున్న కాలంలో వ్యాయామ విద్యను బలోపేతం చేయడంతో పాటు వీటికి ఓ చాప్టర్ కేటాయించడంతో పాటు వీటి ప్రాధాన్యం కూడా పెరగనుంది.

గ్రామీణ ప్రాంత మైదానాలకు ఇక మహర్దశ!

★ సర్కారు నిర్ణయంతో బాలబాలికల్లో ఆనందోత్సాహాలు ★ ప్రజాప్రతినిధుల చొరవే కీలకం
★ రూ.5 లక్షలతో ఒక్కో మైదానం నిర్మాణం★ ఇప్పటికే నాలుగు చోట్ల పనులు ప్రారంభం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యార్థుల మనోల్లాసం పెంపొందించడమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు మార్గం సుగమం చేస్తోంది. అందమైన ప్రాంగణాలలో పాఠశాల విద్యను సాగించేందుకు సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే సర్కారు కొత్త మైదానాలకు పచ్చజెండా ఊపింది. వీటి కోసం నిధుల కేటాయింపునకు సుముఖత వ్యక్తం చేసింది. గ్రామీణ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తికి కొదవలేనందున ఇవి ఏర్పాటైతే మరింత ప్రతిభ వెలుగులోకి వచ్చేందుకు ఆస్కారం ఉంది. ఇప్పటికే క్రీడా వికాస కేంద్రాల ఏర్పాటుకు సర్కారు ముందుకు వచ్చింది. వీటితో పాటు చిన్న చిన్న మైదానాలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలంటూ డ్వామాను ఆదేశించింది. కొన్నింటి పనులు ఖరారు కావడం, మరికొన్ని ప్రారంభం కావడంతో వచ్చే విద్యా సంవత్సరానికి పూర్తి స్థాయిలో ఆధునిక క్రీడా మైదానాలు సిద్ధం కానుండటం ఖాయం.

జిల్లాలో క్రీడాకారులకు మంచి రోజులు రానున్నాయి. పాఠశాల స్థాయి నుంచే క్రీడాకారులకు అన్ని వసతులతో కూడిన మైదానాలు అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం మరో అడుగు వేసింది. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో ఈ పనులను చేపట్టనున్నారు. జిల్లాలో 370 పాఠశాలల మైదానాలను క్రీడా మైదానాలుగా తీర్చిదిద్దేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేశారు. ఇప్పటికే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. క్రీడా వికాస కేంద్రాల పేరిట జిల్లాలో అయిదు మండలాల్లో రూ.2 కోట్ల నిధులతో అధునాతన సౌకర్యాలను అందుబాటులోకి తేనున్నారు.

క్రీడాంశాలివే..

అథ్లెటిక్స్ ట్రాక్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నిస్ వంటి క్రీడాంశాలకు ప్రాధాన్యం ఉంటుంది. ఈ విధమైన కొత్త మైదానాల నిర్మాణం క్రీడాకారులకు ఓ వరం. ఇప్పటికే జిల్లాలో అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారు. వారికి చేయూతను ఇచ్చేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పలువురు విద్యార్థులు సొంతంగా సాధన చేస్తూ పతకాలు సాధిస్తున్నందున ఈ ఏర్పాటు వారికి తోడ్పాటునిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్గదర్శకాల అనుసారం వ్యాయామ విద్య బలోపేతం కానున్న తరుణంలో వీటి ఏర్పాటు ఓ శుభ పరిణామం.

ఇప్పటికే శిక్షణ పూర్తి

వ్యాయామ విద్యను పటిష్టం చేసేందుకు సర్కారు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వనున్నాయి. ఇప్పటికే విజయవాడలో మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని వ్యాయామోపాధ్యాయులకు ఇవ్వడంతో ఆయా వర్గాలు మరిన్ని మెలకువలు నేర్చుకున్నాయి. బడి ఈడు పిల్లలు ఆధునిక వసతులతో కూడిన మైదానాలలో సాధనం చేయడం ద్వారా డ్రాపౌట్ల నివారణ సాధ్యం. ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుంటే పనుల్లో నాణ్యతకు ఢోకా అన్నది ఉండదు. రూ.5 లక్షల నిధులంటే చెప్పుకోదగ్గవే కనుక కావల్సిన వసతులు క్రీడా మైదానాలకు దక్కడంతో పలువురు ఔత్సాహికులకు ఇది చేయూతనివ్వనుంది. విద్యార్థులతో పాటు ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలలో రాణించిన క్రీడాకారులు కూడా వినియోగించుకోవచ్చు.

ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి

గ్రామీణ ప్రాంతాల్లో మైదానాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. క్రీడా ప్రాంగణాల నిర్మాణం పూర్తైతే వీటి నిర్వహణ బాధ్యతను స్థానిక పెద్దలు తీసుకుంటే ఉత్తమం. అదేవిధంగా వీటి పనుల పూర్తికి ప్రజాప్రతినిధులు తమ వంతుగా కృషి చేస్తే మేలు. ఆధునిక మైదానాలలో సాధనతో బాలబాలికలకు మనోల్లాసంతో పాటు క్రీడల్లో రాణింపే ధ్యేయంగా వీరు మరింతగా ఈ రంగంపై దృష్టి సారించేందుకు వీలుంటుంది. పతకాలే కాక ఆత్మస్థైర్యం రెట్టింపై ముందున్న కాలంలో గ్రామీణ పాఠశాలల పిల్లల ప్రతిభా పాటవాలు వెలుగులోకి వచ్చేందుకు ఆస్కారం ఉంది.


నాణ్యతే కీలకం



మైదానాల పనుల్లో నాణ్యతే కీలకం. ఇటువంటి మైదానాల రాక మాకెంతో ఆనందదాయక పరిణామం. పిల్లల్లో కూడా ప్రతిభను వెలికితీసేందుకు ఇదొక చక్కని అవకాశం. పనులు వేగంగా పూర్తైతే వ్యాయామ విద్యకు మరింత ప్రోత్సాహం దక్కినట్లే.

–ఎం.వి.రమణ, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు

ఈ నెల చివరిలో పూర్తి చేస్తాం




గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఆధునిక వసతులతో కూడిన మైదానాల నిర్మాణాలు ఈ నెల ఆఖరుకు పూర్తికానున్నాయి. నిధులకు ఢోకా లేదు. ఉపాధిహామీ పథకం కింద విడుదలైన నిధులతో ఇప్పటికే కొన్నింటి అంచనాలు ఖరారయ్యాయి. మరికొన్ని ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఇవి త్వరితగతిన పూర్తైతే వ్యాయామ విద్యకు మహర్దశ లభించినట్లే.

–బి.శ్రీనివాసకుమార్, డీఎస్‌డీఓ

క్రమశిక్షణ, ఉన్నత వ్యక్తిత్వం అవసరం

పీటీసీ ప్రిన్సిపల్ రాజా శిఖామణి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, ఉన్నత వ్యక్తిత్వం, నైపుణ్యాభివృద్ధి ఉంటే ఏ రంగంలో ఉన్నా రాణించగలరని, ఆ దిశగా వేసే అడుగులు ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడతాయని పోలీస్ శిక్షణ కళాశాల(పీటీసీ) ప్రిన్సిపల్ రాజా శిఖామణి అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సివిల్ కానిస్టేబుళ్లుగా ఎన్నికైన శ్రీకాకుళం, విశాఖపట్నం, ప్రకాశం, విజయవాడ, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన అభ్యర్థులకు తొమ్మిది నెలల శిక్షణ తరగతులు విజయనగరం పీటీసీలో జరగనున్నాయి. అందులో భాగంగా పీటీసీకి చేరిన అభ్యర్థులతో గురువారం ప్రిన్సిపల్ సమావేశమయ్యారు. ఆరోగ్య పరిస్థితి, వారి వివరాలు తెలుసుకుంటూ పీటీసీ నియామావళి గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజా శిఖామణి కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వి.సత్తిరాజు, డీఎస్పీలు బీఏ పవన్‌కుమార్, ఆస్మ పరిహిన్, సీఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీటీసీ ప్రిన్సిపల్ రాజా శిఖామణి

విద్యుదాఘాతానికి గిరిజన యువకుడి మృతి

సీతంపేట, న్యూస్‌టుడే: మండలంలోని కోతాం గ్రామానికి చెందిన ఎస్.భాస్కరరావు(20)అనే గిరిజన యువకుడు విద్యుదాఘాతానికి గురై బుధవారం రాత్రి మృతి చెందాడు. దీనికి సంబంధించి సీతంపేట ఎస్సై కె.రాము తెలిపిన వివరాల మేరకు... ఇంటి వద్ద తువ్వాలును తీగపై ఆరబెడుతున్న సమయంలో అప్పటికే ఆతీగెకు విద్యుత్తు సరఫరా అయి ఉండడంతో ప్రమాదానికి గురయ్యాడని తెలిపారు. భాస్కరరావు అపస్మారక స్థితికి చేరుకోవడంతో పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారని, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలియజేశారని చెప్పారు. ఇతడి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారని, ఈసంఘటనపై సీతంపేట పోలీస్‌స్టేషన్ హెచ్‌సీ సుందరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీతంపేట ఎస్సై కె.రాము తెలిపారు. మృతదేహానికి పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు.

రామారావుది హత్యే

వివరాలు వెల్లడించిన పోలీసులు

మందస, న్యూస్‌టుడే : మందస మండలంలోని ఉమాగిరి పొలాల్లో మృతిచెందిన ఇసినాసి రామారావుది హత్యేనని సోంపేట సీఐ సన్యాసినాయుడు తెలిపారు. ఈనెల నాలుగో తేదీ రాత్రి రామారావు మృతిచెందిన సంగతి తెలిసిందే. అప్పట్లో అనుమానాస్పద స్థితిలో రామారావు మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో రామారావుది హత్యగా రుజువైనట్లు సీఐ గురువారం వెల్లడించారు. సీఐ చెప్పిన వివరాలిలా.. ఈనెల 4వ తేదీ సాయంత్రం చీకటిపడ్డాక మందస కంచుమయి కాలనీకి చెందిన ట్రాక్టరు డ్రైవరు అంపోలు బాలకృష్ణ రామారావు పొలంలోకి ట్రాక్టరును దించాడు. పొలం సగం దున్నాడు. పూర్తి చేయకుండా ట్రాక్టరుతో వచ్చేయడంతో రామారావు బాలకృష్ణతో గొడవకు దిగాడు. ఇద్దరూ తోపులాడుకోవడంతో ట్రాక్టరు చక్రాలకు అమర్చిన కేజీ చక్రంపై రామారావు పడడంతో అతని తలకు బలంగా గాయమై మృతిచెందాడు. సంఘటనా స్థలం వద్ద ఇతరులు ఎవరూ లేకపోవడంతో బాలకృష్ణ ట్రాక్టరుతో ఇంటికి వెళ్లిపోయినట్లు దర్యాప్తులో అంగీకరించాడని తెలిపారు. నిందితుడు బాలకృష్ణని గురువారం అరెస్టు చేశామని, శుక్రవారం కోర్టుకు అప్పగిస్తామని తెలిపారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 135; స్కిన్‌లెస్: 155; **వెన్‌కాబ్:** లైవ్: 92; డ్రెస్డ్: 129; స్కిన్‌లెస్: 152, **సుగుణ:** లైవ్ 92; డ్రెస్డ్: 133; స్కిన్‌లెస్: 156.

ఇచ్ఛాపురం

తెరపై సినిమాలు

★ ఇచ్ఛాపురం : ఎల్‌మాక్స్ సినిమా (శ్రీమణికంఠ), జయ జానకి నాయక, పూర్ణ - నేనే రాజు నేనే మంత్రి ★ సోంపేట : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై ★ కవిటి : మహలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై -న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

13న కవిటిలో కెరీర్ టాక్

కవిటి, న్యూస్‌టుడే : ఈనెల 13న స్థానిక ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో కవిటిలో కెరీర్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.జయరామ్, దిలీప్‌రౌళో చెప్పారు. ప్రముఖ విద్యావేత్త ఆచార్య డి.విష్ణుమూర్తి, విద్యా మనోవికాసశాస్త్రనిపుణులు డా. పి.ఉషాదేవి, జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి బి.మల్లేశ్వరరావు, ఆర్.డి.ఒ. వెంకటేశ్వరరావు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేకును కత్తిరిస్తున్న ఎమ్మెల్యే అభిమానులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా. బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను గురువారం ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు వేడుకగా జరిపారు. గురువారం ఉదయం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కె.ధర్మారావు, నందిక జాని, తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు లోహిదాసురెడ్డి, మహమ్మద్ వజీద్ జిలాని, చాట్ల తులసీదాసు, ఆశి లీలారాణి, గుజ్జు జగన్నాధరెడ్డిల ఆధ్వర్యంలో స్వేచ్ఛావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అక్కడ కేకును కత్తిరించి, వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో పలువురు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఇక్కడ కూడా ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు జగన్నాధరెడ్డి (జగ్గు) ఆధ్వర్యంలో వేడుకలు జరుపగా, డా.ప్రధాన్, ఇతర సిబ్బంది, పట్టణపార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండల పార్టీ ఆధ్వర్యంలో.. : ఇచ్ఛాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పూజలు, కేకుల కత్తిరింపులతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరిపారు. ఎంపీపీ దక్షత డిల్లీరావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు, పలువురు సర్పంచులు, పార్టీ నాయకులు కలిసి స్వేచ్ఛావతి అమ్మవారికి పూజలు, అభిషేకాలు, దీపార్చనలు జరిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కేకును కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. అక్కడినుంచి ప్రజాప్రతినిధులు, నాయకులు, మండలాధికారులు కలిసి రామయ్యపుట్టుగలో జరిగే ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు వెళ్లారు.

కంచిలి, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం శాసనసభ్యుడు డాక్టర్ బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను గురువారం కంచిలి మండల తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. కంచిలి మండల నాయకులు కురయ్య, కామేష్‌రెడ్డి, జగదీష్ పట్నాయక్, ఎం.రామారావు, మురళీమోహన్, మన్మథరావు, ఎస్.కామేశ్వరరావు, సూర్యనారాయణ, పురుషోత్తంరెడ్డి, హరిబాబు, లక్ష్మీనారాయణలు కవిటిలో ఎమ్మెల్యే అశోక్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

తెదేపా అభివృద్ధికి పాటుపడాలి : పార్టీ కార్యకర్తలు, నాయకులంతా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించాలని తెదేపా శిక్షణ తరగతుల డైరెక్టర్ కలిశెట్టి అప్పలనాయుడు తెలియజేశారు. గురువారం ఆయన విజయనగరంలో జరిగిన ఉత్తరాంధ్ర తెదేపా కార్యకర్తల శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. అనంతరం కంచిలి మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలతో కలిసి ఇచ్ఛాపురం శాసన సభ్యుడు డాక్టర్ బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బృందావన్‌సాహు, దొయాస్వామి, సాహుకారి తిరుపతి, బి.డి.శ్రీనివాస్, కె.ధనుంజయరావు తదితర కంచిలి మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామయ్యపుట్టుగ (కవిటి) న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా. బెందాళం అశోక్ జన్మదిన వేడుకలను గురువారం రామయ్యపుట్టుగలో తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, మాజీ ఎంపీపీ బెందాళం ప్రకాష్ అభిమానులతో సందడి వాతావరణం నెలకొంది. ఎంపీపీ డి.డిల్లీరావు, సి.హెచ్.శ్రీను, జడ్పీటీసీ సభ్యులు ఎస్.చంద్రమోహన్, లింగరాజు, ఎ.ఎం.సి.ఛైర్మన్లు ఎస్.సహదేవ్‌రెడ్డి, బి.కురయ్య, ముఖ్యనాయకులు జగదీష్ పట్నాయక్, మాదిన రామారావు, బి.కామేష్‌రెడ్డి, తులసీదాస్, జి.జగన్నాధరెడ్డి, ఎ.లీలారాణి, కె.ధర్మారావులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినవారిలో ఉన్నారు. అంతకుముందు జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహననాయుడు, విప్ కె.రవికుమార్, జడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, జిల్లా తెదేపా అధ్యక్షురాలు గౌతు శిరీష ఇతర ప్రముఖులు ఫోనులో ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎమ్మెల్యే అశోక్‌కు కేకు తినిపిస్తున్న దృశ్యం

12న అమ్మవారి ఆలయానికి శంకుస్థాపన

సోంపేట, న్యూస్‌టుడే: ఈనెల 12న సోంపేట ఆరాధ్య దైవం నిమ్మాసిని అమ్మవారి ఆలయం శంకుస్థాపన పనులు నిర్వహిస్తున్నట్లు ఆలయ పునఃనిర్మాణకమిటీ ప్రతినిధులు తెలిపారు. బ్రహ్మశ్రీ బంకుపల్లి సురేష్‌శర్మ అర్చకబృందం ఆధ్వర్యంలో వేదోక్తంగా పునాది మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గ్రామస్థులంతా శనివారం ఉదయం 8 గంటలకు పసుపు, కుంకుమ, నవధాన్యాలు, నదీజలాలతో ఆలయం వద్దకు చేరుకోవాలని, సదానందస్వామి, నిర్విషయానంద స్వామి, ప్రకాశానందస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఇతర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

నేడు సోంపేటలో రుణమేళా

సోంపేట, న్యూస్‌టుడే: ఈనెల 11న మధ్యాహ్నం 2.30 గంటలకు రుణమేళా కార్యక్రమంలో భాగంగా మౌఖిక పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో సి.హెచ్.ఈశ్వరమ్మ తెలిపారు. సోంపేట మండలపరిషత్తు ఆవరణలో నిర్వహించే ఇంటర్వ్యూలకు గాను ఆన్‌లైన్ ద్వారా నమోదుచేసుకున్న దరఖాస్తుదారులు శుక్రవారం హాజరుకావాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు కాపు, ఉప్పర కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు రుణాలు మంజూరుచేసేందుకు గాను రుణమేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఇసుక మాఫియాను అడ్డుకోండి

లొద్దపుట్టి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ఇసుక ఉచితంగా అందిస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారు. కాని అదే ఇసుకను బకాసురుల్లా తినేస్తున్నా తెలుగు తమ్ముళ్లను ఏమీ అనలేని స్థితిలో అధికారయంత్రాంగం ఉంది. ఇదీ నేడు జిల్లాలో జరుగుతున్న అక్రమాల బాగోతమని వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త రామారావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం లొద్దపుట్టిలో పార్టీ మండల కన్వీనర్ పిట్ట ఆనంద్ ఇంటి వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇసుక మాఫియాను అడ్డుకోవాలని, ప్రజలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టరును కోరారు. పిట్ట ఆనంద్, ఎస్.దేవరాజు, రాంపత్నిచిట్టిబాబు, కారంగి త్రినాద్, తిప్పన రామారావు పాల్గొన్నారు.

ఘనంగా యూటీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

కంచిలి, న్యూస్‌టుడే : కంచిలిలో యూటీఎఫ్ ఉపాధ్యాయశాఖ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సంఘం ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. గురువారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.వెంకటరావు ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో భాగంగా సంఘానికి సేవలందించిన ప్రముఖుల సేవలు గుర్తుచేసుకున్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ అందించిన సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రమేష్, సుదర్శన బెహర, సభ్యులు జె.భగవతిరావు, జాకబ్‌లిమ్మా, ఎన్.రవి, భగీరథి, త్రినాథ్ సాహు పాల్గొన్నారు.

బెలగాం (కవిటి) న్యూస్‌టుడే : యు.టి.ఎఫ్. 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం బెలగాంలో ఘనంగా నిర్వహించారు. యు.టి.ఎఫ్. పతాకాన్ని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. సురేష్ ఆవిష్కరించారు. అనంతరం యు.టి.ఎఫ్. మండల అధ్యక్షులు ఎం.శ్రీను, గౌరవాధ్యక్షులు జుదిష్టి రౌళోలతో కలిసి సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యు.టి.ఎఫ్. గొప్పచరిత్ర ఉందన్నారు. సమావేశంలో యు.టి.ఎఫ్. నేతలు ఎం. చిరంజీవి, జానకిరావు, సింహాచలం, రాము, ఆది తదితరులు పాల్గొన్నారు.



కంచిలిలో యూటీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

రెండు రోజుల్లోగా ధ్రువపత్రాలు అందించాలి

కవిటి, న్యూస్‌టుడే : రుణమాఫీ వర్తించని కొబ్బరి రైతులు రెండు రోజులలోగా సంబంధిత ధ్రువపత్రాలు కవిటిలోని క్యాంప్ కార్యాలయంలో అందజేయాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.అశోక్ కోరారు. ఈమేరకు గురువారం ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రకటన విడుదలైంది. రుణమాఫీ వర్తించని రైతుల నుంచి ఇటీవల ధ్రువపత్రాలు తీసుకొని రైతు సాధికార సంస్థకు స్వయంగా అందజేశామన్నారు. దీనిపై స్పందించిన రైతు సాధికార సంస్థ ఓ సీనియర్ ఆడిటర్‌ను నియమించిందని సదరు ఆడిటర్ మూడు రోజులుగా ఈ ప్రాంతంలోని బ్యాంకులను సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారన్నారు. ఈనేపథ్యంలో బ్యాంక్‌లో వారు సేకరించిన వివరాలతో పాటు మళ్లీ రైతులు అందజేసే ధ్రువపత్రాలతో సరిపోల్చి నేరుగా ముఖ్యమంత్రికి నివేదించనున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో ఇప్పటివరకు రుణమాఫీ వర్తించని రైతులు తమ వివరాలను అందజేయాలని కోరారు.

నగదురహిత లావాదేవీలకు ప్రోత్సాహకాలు

సోంపేట, న్యూస్‌టుడే: నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా కొనుగోళ్లు, అమ్మకాలు నిర్వహించాలని ఎంపీపీ, జడ్పీటీసీలు శ్రీనివాసరావు, చంద్రమోహన్ పేర్కొన్నారు. శనివారం సోంపేటలో తహసీల్దార్ ఆర్.గోపాలరత్నం ఆధ్వర్యంలో మండలానికి సంబంధించి మార్చి, ఏప్రిల్ నెలల్లో నగదురహిత లావాదేవీలు జరిపిన పౌరసరఫరాల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. 23 పంచాయతీలకు గాను మార్చి నెలలో ఏడుగురు, ఏప్రిల్ నెలలో తొమ్మిది మంది లబ్ధిదారులు 16 మందికి 4జీ చరవాణులను ఎంపీపీ, జడ్పీటీసీలు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ ఆర్.శ్రీనివాసరావు, సర్పంచి చిత్రాడ నాగరత్నంశేఖర్, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, రాఘవదాసు, డీలర్లు పాల్గొన్నారు.



బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, ఇతర ప్రముఖులు

అవకాశం ఉన్నా.. ఆధార్ సేవలు సున్నా

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మీసేవా కేంద్రాలలో ఎక్కువగా ఆధార్ కార్డులను పొందేవారు ఉంటున్నారు. కానీ ఇచ్ఛాపురంలో సిబ్బందికి ప్రత్యేక గుర్తింపుకోడ్ ఇచ్చినా, వారు వినియోగించకపోవడంతో ఆ సేవలు స్తంభించాయని మీసేవాకేంద్రాల జిల్లా సమన్వయకర్త బి.జగన్ పేర్కొన్నారు. గురువారం ఇచ్ఛాపురం పంజావీధిలో ఉన్న మీసేవా కేంద్రాన్ని పరిశీలించిన ఆయన ఈ విషయాన్ని గుర్తించి, వెంటనే ఉన్నతాధికారులకు, కలెక్టరుకు నివేదించారు. అనంతరం అన్ని కంప్యూటర్ డిస్క్‌లను పరిశీలించి, వాటిని సరిచేశారు. అంతర్జాల సాంకేతిక వ్యవస్థను కూడా చక్కదిద్దారు. నిర్దేశించిన మేరకు మీసేవా కేంద్రం ద్వారా అన్ని సేవలు ప్రజలకు అందాల్సిందేనని జగన్ పేర్కొన్నారు. కేంద్రంలో ఫిర్యాదుల పుస్తకంలో నమోదుచేసినా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయనతో పాటు సాంకేతిక పర్యవేక్షకులు బి.రాజశేఖర్ పాల్గొన్నారు. మీసేవా సిబ్బంది విజయ్, జీనత్, డిల్లీ కూడా ఉన్నారు.



సేవాకేంద్రంలోని కంప్యూటర్లను పరిశీలిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ జగన్

బ్యాంకు ఉద్యోగుల నిరసన

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ కవిటిలో బ్యాంకు ఉద్యోగులు గురువారం నిరసనలు చేపట్టారు. గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఎస్బీఐ సంఘ ప్రాంతీయ కార్యదర్శి డి.సంతోష్, నాయకులు రవికుమార్, సురేష్, దేవారాం, శ్రీవాత్సవ, సింహాచలం, త్రినాద్‌లు మాట్లాడారు. బ్యాంకుల ప్రైవేటీకరణ విధానం, మొండి బకాయిదారుల కేసులు తదితర అంశాలపై తక్షణం ప్రభుత్వం స్పందించాలన్నారు. లేనిపక్షంలో ఈనెల 22న ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు.



కవిటిలో బ్యాంకు అధికారులు నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఎంపీపీ బి.కిరణకుమారి అన్నారు. కవిటి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం బీసీ రుణమేళా నిర్వహించారు. మండలానికి సంబంధించి 190 యూనిట్లు మంజూరవగా 228 దరఖాస్తులు అందాయి. వీరిలో 86 మంది మాత్రమే గురువారం రుణమేళాకు హాజరైనట్లు కార్యాలయం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుదర్శనరావు సర్పంచి పి.శేఖర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



సమస్యలపై స్పందించకుంటే జీతంలో కోత

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ప్రజలు ఇచ్చిన అర్జీలను, వినతులను పరిశీలించి, సకాలంలో పరిష్కరించాలి. లేదా కారణాలను వారికి తెలియజేయాలి. అలాకాకుండా నిర్లక్ష్యం చేస్తే, ఆ నిర్లక్ష్యపు కాలానికి గానూ ప్రతీ వినతికీ కొంత మొత్తం సదరు విభాగ బాధ్యుల జీతం నుంచి కోత వేయడం జరుగుతుందని పురపాలకసంఘ ప్రాంతీయ సంచాలకులు (విశాఖపట్నం) కొమ్మి.రమేష్ పేర్కొన్నారు. గురువారం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన తొలుత వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత కార్జీవీధి అంగన్‌వాడీ ముందస్తు పాఠశాల (ప్రీస్కూల్)ను పరిశీలించి, సంతృప్తిని వ్యక్తంచేశారు. దాతల సహకారం తీసుకొని, దీనిని అభివృద్ధి చేయాలని ఐసీడీఎస్ సిబ్బందికి సూచించారు. చిన్నారులకు ఇచ్చిన పుస్తకాలను పరిశీలించారు. ఎలా చదువులు చెపుతున్నారని అక్కడ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రశ్నించారు. అనంతరం పన్ను మినహాయింపు కోరిన మాజీ సైనికులు భవనాలను పరిశీలించారు. అనంతరం నేరుగా పురపాలకసంఘ కార్యాలయానికి చేరుకుని, కమిషనరు పి.రవిబాబుతో కలిసి వివిధ విభాగాల అధికారులతో సమీక్ష జరిపారు. ముఖ్యంగా సిటిజన్ చార్టర్ (పౌరసేవాపత్రం)కు వచ్చిన వినతులు, వాటి పరిష్కార కాలాలపై అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చే భవన నిర్మాణ అనుమతుల వివరాలను పట్టణ ప్రణాళిక విభాగ అధికారి ఫణికుమార్ నుంచి వివరాలు సేకరించారు. వెంటవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్థిక సంఘం నిధులు, సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ఏఈ ఇమ్మాన్యుయేలును ప్రశ్నించారు. డంపింగ్‌యార్డులో ప్రైవేటు సంస్థ ద్వారా నిర్వహణ చేపడుతున్నామన్నారు. ప్రజలు కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం కన్నా, పుర యాప్‌ను వినియోగించుకుంటే, చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుందని వివరించారు. సమస్యసత్వరం పరిష్కారమౌతుందని ఆర్డీ రమేష్ పేర్కొన్నారు.


ఇచ్ఛాపురం పురపాలకసంఘ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్డీ రమేష్

బాలికలకూ క్రికెట్ పోటీలు


బాలికల క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం వాసంతి

బిర్లంగి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: క్రికెట్ క్రీడలో అంతర్జాతీయస్థాయిలోనూ భారత మహిళలు మంచి గుర్తింపు పొందుతున్నారని, ఈవిషయంలో బిర్లంగి నుంచి బాలికల క్రికెట్ జట్టును రూపొందిస్తామని బిర్లంగి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి అన్నారు. గురువారం బాలికల క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా ఈ పోటీలను ఏర్పాటుచేసినట్లు పీఈటీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, ప్రశాంత్, భాస్కర పాఢి, ప్రసాద్, సురభి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం బాసట

జలంత్రకోట(కంచిలి), న్యూస్‌టుడే : జలంత్రకోట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్‌కమిటీ ఛైర్మన్ బంగారు కురయ్య తెలియజేశారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో ఆ పార్టీ మండలనాయకులు బి.కామేష్‌రెడ్డి, ఎం.రామారావు, ప్రకాశ్‌చంద్ర పండా, సంజయ్‌పండా, మురళీమోహన్, సూర్యనారాయణలు దుల్వాసాయిలోని అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు రూ.వేలు ప్రభుత్వసహాయం, బియ్యం అందజేశారు. ఇళ్లు కోల్పోయిన ఆరు కుటుంబాలకు ఎన్టీఆర్ స్వగృహపథకంలో పక్కాఇళ్లు నిర్మించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రుణ లక్ష్యం 122 యూనిట్లు.. వచ్చిన దరఖాస్తులు 186

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: బీసీ, ఎస్సీ, కాపు రుణాలను అందించేందుకు మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుణ అర్హత పరీక్షకు పలు గ్రామాల నుంచి నిరుద్యోగులు తరలివచ్చారు. ఇచ్ఛాపురం మండలంలో 101 యూనిట్ల బీసీ రుణాలు, 9 ఎస్సీ యూనిట్లు, 12 కాపు యూనిట్లు లక్ష్యంగా ఉండగా, బీసీ రుణాల కోసం 147 దరఖాస్తులు వచ్చాయి. అలానే ఎస్సీ రుణాల కోసం 14, కాపు రుణాల కోసం 25 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీపీ దక్కత డిల్లీరావు తెలిపారు. వీరి అర్హతలను పరిశీలించి, బ్యాంకులు అర్హులను గుర్తిస్తారని ఎంపీడీవో పి.రామకృష్ణారావు తెలిపారు. కాగా గురువారం ఉదయం పది గంటలకే కార్యాలయానికి చేరుకోవాలని పంచాయతీల కార్యదర్శుల ద్వారా కబురు పంపిన మండల అధికారులు మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయానికే రాలేదు. దాంతో ఉదయం 9గంటలకే కార్యాలయానికి చేరుకున్న నిరుద్యోగులు, రుణాసక్తి అభ్యర్థులు నానాపాట్లు పడ్డారు.

ప్రభుత్వ బడిని బలోపేతం చేద్దాం

సన్యాసిపుట్టుగ (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు గ్రామస్థులు, పెద్దలు, యువత ముందుకు రావాలని, విద్యార్థులకు మంచి చదువులు అందేలా కృషి చేద్దామని కేశుపురం సర్పంచి నీలాపు చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం సన్యాసిపుట్టుగ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 118 మందికి భోజన పళ్లాను అందించారు. ప్రభుత్వం మంజూరుచేసిన ఈ పళ్లాలను సక్రమంగా వినియోగించుకోవాలని, చదువులోనూ ముందంజలో సాగాలని విద్యార్థులకు సూచించారు.

ప్రమాదాల విషయంలో అప్రమత్తత అవసరం

ఈదుపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: విద్యార్థులు, భవనాలు, ప్రాంగణం వంటి విషయాలలో అప్రమత్తంగా ఉండటం చాలా అవసరమని, ప్రమాదాలు జరిగిన తరువాత కన్నా, ముందే అవసరమైన జాగ్రత్తలు పాటించడం మేలని టెక్కలి డివిజన్ ఉప డీఈవో అప్పలస్వామి పేర్కొన్నారు. గురువారం ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ పాఠశాలకు చెందిన ప్రయోగశాల/కంప్యూటర్ ల్యాబ్ పైకప్పు మూడు రోజుల క్రితం కూలిన విషయం విధితమే. ఈ సమస్య పరిశీలనకు వచ్చిన ఆయన ల్యాబ్ గదిని పరిశీలించారు. గది బాగానే ఉన్నా, సీలింగ్ కోసం అమర్చిన మేకులు తుప్పుపట్టిపోవడం వలన ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం వల్ల ధ్వంసమైన పంకాలు, ట్యూబులైట్లను పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ఇప్పటినుంచే ప్రత్యేక తర్ఫీదుల ద్వారా మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్నభోజన పథకం నిర్వహణ తీరును పరిశీలించి సంతృప్తిని వ్యక్తంచేశారు. డిప్యూటీ డీఈవో సిబ్బంది రమేష్, జగదీష్‌లతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వ్యవస్థ పటిష్ట పరచాలి

ఆర్.భైరిపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : అంగన్‌వాడీ వ్యవస్థ పటిష్టం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్యే డా.బి.అశోక్‌బాబు అన్నారు. భైరిపురంలో గురువారం రూ.7లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే అశోక్‌బాబు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌బాబు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రకాష్, ఏఎంసీ ఉపాధ్యక్షుడు వెంకటరమణ, జడ్పీకోఆప్షన్ సభ్యుడు సదానందరౌళో, ఏంపీటీసీసభ్యుడు ఎన్.కామరాజు, నాయకులు పి.జగదీష్, పి.కృష్ణారావు, రాజు, తిరుపతిరావు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

బొరివంక (కవిటి) న్యూస్‌టుడే : బొరివంకలో ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ ఏడాది 10వ తరగతిలో 10కి 10 పాయింట్లు సాధించిన మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు, వారి తరపున ఉపాధ్యాయులకు నగదు, జ్ఞాపికలను అందించారు. ఎం.ఇ.ఒ.ధనుంజయ మజ్జి, సర్పంచి శ్రీరామ్‌ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు విజయకృష్ణ, యూత్‌క్లబ్ అధ్యక్షులు డి.సతీష్‌కుమార్, గెస్ట్ సంస్థ అధ్యక్షులు బి.శంకరావు, ప్రధానోపాధ్యాయులు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తశుద్ధితో గ్రామాలకు ఆరోగ్యం, ఆదాయం



జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో మఠం సరియాపల్లిలో అవగాహన ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఎం.ఎస్.పల్లి(కంచిలి), న్యూస్‌టుడే : తడి, పొడి చెత్తలను వేరు చేసి వాటిని శుద్ధి చేసి ఎరువులు, ఇతర సంపదను సృష్టించే పదార్థాలు తయారుచేసుకోవడం ద్వారా గ్రామాలకు చక్కని ఆరోగ్యంతో పాటు, పంచాయతీలకు సంపద సమకూరుతుంది. దీంతో గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు అవకాశాలు కలుగుతాయని జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు తెలియజేశారు. గురువారం ఈవోపీఆర్డీ వసంతకుమారి, పంచాయతీ కార్యదర్శి మీనాకుమారి ఆధ్వర్యంలో మఠం సరియాపల్లిలో ఆపరేషన్ జీరోవేస్ట్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంపై ర్యాలీ చేపట్టారు. ఘన వ్యర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బి.భాస్కరరావు, ఎంపీటీసీ విశ్వనాథం, ప్రముఖులు భాస్కర్‌నాయక్, భాస్కర్‌పాడి, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పంట రుణాలందక అవస్థలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: పంటరుణాలు అందక కౌలు రైతులు సాగుచేసేందుకు నానాపాట్లు పడుతున్నారని, బ్యాంకులకు వెళ్తే, వారు సక్రమంగా సమాధానం చెప్పకుండా తిప్పిస్తున్నారని ఇచ్ఛాపురం పట్టణ పరిధిలోని బెల్లుపడ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం బెల్లుపడ గ్రామ మండపం వద్ద 'రైతుల సేవలో రెవెన్యూశాఖ' ప్రత్యేక గ్రామసభను మండల తహసీల్దారు ఎం.సురేష్ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని రైతులు తమ సమస్యను ఏకరువు పెట్టారు. అందరూ బ్యాంకర్ల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. పంట కాలంలో రుణాలు ఇవ్వకపోతే, మరెప్పుడిస్తారని ప్రశ్నించారు. బయట అప్పుచేస్తే, వడ్డీతో కలపి తడిసిమోపెడవుతోంది. ప్రభుత్వం కౌలు రైతులకు రుణాలు అందించాలని చెబుతున్నా, బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈసమస్యపై తహసీల్దారు స్పందించి, భారతీయ స్టేట్‌బ్యాంకు మేనేజరుతో మాట్లాడారు. శుక్రవారం బ్యాంకుకు వెళ్తామని రైతులు పేర్కొన్నారు. అనంతరం 1బి అడంగల్, పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందించారు. మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి, దేవాదాయశాఖ ఈవో బి.వి.మాధవరావు, వీఆర్వో యు.రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







పనుల్లో వేగం.. ఆ చెంతే ఉద్వేగం!!



నిర్వాసితులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

(మొదటిపేజీ తరువాయి) గట్టు పనులు యంత్రాలతో చేపట్టారు. వంశధార, సోమా కంపెనీ ఇంజినీర్లు పనులు పర్యవేక్షించారు. 11 గంటల సమయంలో గార్లపాడు సర్పంచి ఎన్.అరుణ పనులు జరుగుతున్న చోటుకు వచ్చి పోలీసులతో మాట్లాడారు. ఆర్డీవో, తహసీల్దార్‌లకు గురువారం సమస్యలు తెలియజేశామని, ఉన్నతాధికారులకు నివేదిస్తామని ప్రకటించి వెళ్లారన్నారు. ఇప్పుడు ఉన్నఫలంగా పోలీసు బలగాలను పెట్టి ఏ విధంగా పనులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. పోలీసులు మాట్లాడుతూ ఇక్కడే ఆర్డీవో, తహసీల్దార్ ఉన్నారని వారితో మాట్లాడేందుకు రావాలంటూ సర్పంచికి చెబుతూ అక్కడే ఉన్న ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ నుంచి పాతపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే సమయంలో గార్లపాడు, చిన్నకొల్లివలస గ్రామాలకు చెందిన మరి కొంత మంది అధికారుల తీరును ప్రశ్నిస్తూ... పనులు అడ్డుకునేందుకు అక్కడకు చేరుకున్నారు. దీంతో సిద్ధంగా ఉన్న పోలీసులు వారందరినీ వాహనాల్లోకి ఎక్కించారు. మరికొందరి వైపు పోలీసులు వెళుతుండగా వారంతా ఒక్కసారిగా తమ గ్రామాల్లోకి పరుగులుతీసి వెనుదిరిగారు. అధికారుల తీరుపై నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 48 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. ప్రభుత్వ తీరుని నిర్వాసితులు నిరసించారు. ఓ సమయంలో కొందరు మీడియా ప్రతినిధుల పట్ల కూడా దురుసుగా వ్యవహరించారు. పనులు మాత్రం పోలీసుల పహారాలో కొనసాగుతున్నాయి.



పోలీసులకు ఆదేశాలిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

పటిష్ట బందోబస్తు.. అడుగడుగునా నిఘా

వంశధార నిర్వాసిత గ్రామాల్లో పోలీసులు అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. ఉద్రిక్తత నెలకొన్న ప్రాంతంలో డ్రోన్ కెమెరా ఏర్పాటు చేరు. పోలీసులు బాడీవాల్ కెమెరాలు తమ దుస్తులకు ముందుభాగంలో ఏర్పాటు చేసుకున్నారు. ఎప్పటికప్పుడు వైర్‌లెస్ వాకీటాకీలతో సమాచారం చేరవేస్తున్నారు. ఇంటెలిజెన్స్ నిఘా వర్గాలు ప్రజల నిర్వాసితుల మనోభావాలు తెలుసుకుని పోలీసులను అప్రమత్తం చేశారు. 108 వాహనం, అగ్నిమాపక శకటం సిద్ధంగా ఉంచారు. అవసరమైతే బాష్పవాయువు వినియోగించే వజ్ర వాహనాలను సిద్ధంగా ఉంచారు.

'పనులు అడ్డుకుంటే చర్యలు తప్పవు'


పనులు జరుగుతున్న ప్రాంతానికి ఎస్పీ త్రివిక్రమవర్మ చేరుకుని ఆర్డీవో, తహసీల్దార్, ఈఈ, వంశధార, సోమా కంపెనీ ఇంజినీర్లతో పరిస్థితి సమీక్షించారు. పోలీసులకు తగిన ఆదేశాలిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంశధార జలాశయం పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, పనులు ఎవరైనా అడ్డుకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వాసితుల సమస్యలు ఏమైనా ఉంటే అధికారులతో చర్చలు జరిపి శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. గార్లపాడు, చిన్నకొల్లివలస రహదారి తొలగించి గట్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.



అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



సమస్యలు తెలియజేస్తున్న సర్పంచి ఎన్.అరుణ



బాష్పవాయువు వదిలేందుకు వజ్ర వాహనంపై సిద్ధంగా ఉన్న పోలీసులు

రైలు నిలయంలో రెవెన్యూ అధికారిపై దాడి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని శ్రీకాకుళం రోడ్ రైలు నిలయంలో రెవెన్యూ అధికారిపై బెర్న దుర్గాప్రసాద్ అనే వ్యక్తి దాడి చేసినట్లు రైల్వే జీఆర్పీ హెచ్‌సీ ప్రకాశరావు తెలిపారు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల విభాగం యూడీఆర్‌గా పనిచేస్తున్న వై.అనంతకుమార్‌పై అనధికారికంగా కారు పార్కింగ్ ఫీజు వసూలు చేసేందుకు ఈ దాడి జరిగినట్లు ఆయన రైల్వే జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైల్వే జీఆర్పీ హెచ్‌సీ తెలిపిన వివరాల ప్రకారం.. రైలు నిలయంలో మెట్టక్కివలస ప్రాంతం వైపు ఎటువంటి పార్కింగ్ ప్రదేశం లేనప్పటికీ అక్కడ కారు నిలిపి రెండో నంబరు ప్లాట్‌ఫాం వైపు వస్తున్న సమయంలో ఓ బాలుడు వచ్చి అతనికి పార్కింగ్ టోకెన్ ఇవ్వడంతో, అనుమతులు లేని పార్కింగ్ ప్రదేశంలో ఎందుకు డబ్బులు చెల్లించాలంటూ ఆయన చెప్పడంతో కొద్ది సేపట్లోనే ఆ బాలుడి అన్నయ్య అక్కడికి చేరుకుని రెవెన్యూ అధికారితో ఘర్షణ పడి, దాడి చేశాడు. అనంతకుమార్ తన సోదరిని భువనేశ్వర్ వైపు వెళ్తున్న విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కించేందుకు ఆమెతో వెళ్తుండగా ఈ దాడి జరగడంతో ఆమె సంఘటన చూసి భయాందోళనతో అస్వస్థతకు గురైంది. అదే విధంగా ఆమె ఆసుపత్రి పాలవ్వడంతో ఎక్కవలసిన రైలు కూడా తప్పిపోయింది. అనంతరం రెవెన్యూ అధికారి అనంతకుమార్‌కు మద్దతుగా పెద్ద సంఖ్యలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు జీఆర్పీ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఆందోళన చేశారు. దీనిపై పలాస జీఆర్పీ పోలీస్ స్టేషన్‌కు, ఆమదాలవలస పట్టణ సర్కిల్ కార్యాలయానికి వివరాలు అందించామని, దీనిపై కేసు నమోదు చేయవలసి ఉందని హెచ్‌సీ తెలిపారు.



రైల్వే జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న రెవెన్యూ అధికారి వై.అనంతకుమార్

ఇసుక ధరలు నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి) రేవు వద్ద లోడింగ్‌కు, రేవు నిర్వహణకు కలిపి ట్రాక్టర్ యూనిట్ ధర రూ.330, లారీలో రెండు యూనిట్లు 660, లారీలో 4 యూనిట్లు రూ.1320. 5 యూనిట్లు 1650, 6 యూనిట్లుకు రూ.1980గా నిర్ణయించింది. మిషన్ ద్వారా క్వారీలో లోడింగ్ చేసేందుకు 2 యూనిట్లుకు రూ. 180, 4 యూనిట్లుకు రూ.360, 5 యూనిట్లుకు రూ.450, 6 యూనిట్లుకు రూ. 540లుగా నిర్ణయించింది. రవాణా ఛార్జీలకు సంబంధించి 10కి.మి. మీటర్లుకు ఒక యూనిట్ ట్రాక్టర్‌కు రూ.1000. ప్రతి అదనపు కి.మీ.కు రూ.32లు చెల్లించాల్సి ఉంటుంది. లారీలో 2 యూనిట్లుకు 20కి.మీల వరకు రూ.1800, అదనపు కి.మీ.కు రూ.60లు, 4 యూనిట్లుకు 100 కి.మీల వరకు రూ.9000 వేలు, అదనపు కి.మీ.కి రూ.90గా నిర్ణయించింది. 5యూనిట్లుకు 100 కి.మీకి రూ.10 వేలు, అదనపు కి.మీ. రూ. 100. 6యూనిట్లుకు 110 కి.మీ. వరకు 11000, అదనపు కి.మీ.కి రూ.100లు వసూలు చేసే విధంగా ధరలు నిర్ణయించారు. ఈ ధరలు ప్రకారం మాత్రమే ఇసుక కొనుగోలుదారులు వాహన యజమానులకు చెల్లించాలని గనులశాఖ ఏడీ తమ్మినాయుడు తెలిపారు.

చేనేత గుండెల్లో గుబులు

(మొదటిపేజీ తరువాయి) పంపిణీ చేస్తారు. రంగులు అద్దడం మొదలుకొని ప్రింటింగు, ప్రాసెసింగు సహా మార్కెట్టు వరకు అక్కడే అన్ని హంగులు సమకూరుస్తారు. పర్యాటకులను ఆకర్షించేలా కూడా ఈ పార్కును తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందుకోసం కనీసం 25 ఎకరాలు అవసరం అవుతుందని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ప్రతిపాదనలు రూపకల్పన చేయించారు. ప్రభుత్వ విప్ కూన రవికుమార్‌తో పాటు ఆర్డీవో బలివాడ దయానిధి, ఏడీ రాజారావులు ఇటీవల నియోజకవర్గంలో ఇందుకు అనువైన భూములను పరిశీలించారు. లోలుగు-కృష్ణాపురం సమీపంలోనూ.. రాపాక జంక్షన్ సమీపంలోనూ.. పొందూరు పైడితల్లమ్మ ఆలయం సమీపంలోనూ.. ఇలా మూడు ప్రాంతాలను ఈ ప్రాజెక్టు కోసం ప్రాథమికంగా పరిశీలించారు. పర్యాటక శాఖతో కూడా తరవాత ఈ ప్రాజెక్టును ముడిపెట్టడంతో.. ఆ శాఖ కమిషనర్ శ్రీకాంత్ కూడా ఇటీవల భూములను పరిశీలించి వెళ్లారు. 'మూడు చోట్ల భూములను పరిశీలించాం. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఎక్కడ నిర్మించాలనే అంశాన్ని పరిశీలిస్తే తరవాత అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తాం' అని సహాయ సంచాలకులు రాజారావు వివరించారు.

ఆ 18 ప్రాంతాల్లో

వెనుకబడిన జిల్లాలకు కేంద్రం అందించిన ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ నుంచి రూ. పది కోట్లతో చేనేత సంక్షేమ కార్యక్రమాలకు రంగం సిద్ధం చేశారు. జిల్లాలో చేనేత కార్మికులు, సంఘాలు అధికంగా ఉన్న 18 ప్రాంతాల్లో అన్ని వసతులున్న చేనేత అభివృద్ధి మండళ్ల భవనాలు నిర్మిస్తున్నారు. ఇవి కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. చేనేత, జౌళి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇటీవల ఈ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఒక్కటి మినహా అన్ని పూర్తయినట్లు చెప్పడంతో.. ఈ నెల 15 తరవాత ప్రతిపది పదిహేను రోజులకు ఒకటి వంతున ప్రారంభోత్సవాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాల్సిందిగా ఏడీని ఆదేశించారు. ఆ మేరకు తొలుత టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల్లో ముందుగా ప్రారంభోత్సవాలు చేసి చేనేత కార్మికులకు అంకితం చేయాలని భావిస్తున్నారు. శ్రీకాకుళంలో అధునాతనమైన మార్కెట్టు కేంద్రాన్ని కూడా చేపడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి లోకేష్ జిల్లా పర్యటనలో వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించాలని భావిస్తున్నట్లు అధికారిక వర్గాల సమాచారం.

ఆదిత్యాలయంలో అంతేనా!!

(మొదటిపేజీ తరువాయి) వెలుగు చూడటం చర్చనీయాంశమయింది. ఇక్కడి భద్రత... తనిఖీల్లో డొల్లతనం బయటపడింది. ఆదిత్యాలయంలో బుధరం నాటి నగదు చోరీ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు. చేతికి చిక్కిన వారిని అప్పుడు వదిలేశారు. ఇప్పుడు వారిని పట్టుకునేందుకు ఇటు పోలీసులు, అటు దేవాదాయ శాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. హుండీ ఆదాయం లెక్కింపులో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించినా...నగదు లెక్కిస్తున్నట్లు నటిస్తూ హస్తలాఘవం ప్రదర్శించినా చాలాసేపటి వరకూ గుర్తించలేకపోవటం గమనార్హం. ఆలయంలోకి ఎవరు వస్తున్నారు..ఏం చేస్తున్నారు....అనేది అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది ఓ కంట కనిపెడుతూ ఉండలి. ఆ దిశగాను చర్యలు చేపట్టలేదు. ఆ యువతులే చోరీ చేస్తూ దొరికిపోయారు...వారే కొంచెం జాగ్రత్తగా ఉండి ఉంటే అదీ బయటపడేది కాదు.

లెక్కింపునకు ఎలా అనుమతిస్తారు?

నిబంధనలకు పాతరేసి హుండీ ఆదాయం లెక్కింపునకు అనుమతిస్తున్నారు. లెక్కింపు సమయంలో చీర మాత్రమే ధరించాలనే నిబంధనలున్నప్పటికీ చాలా మంది పాటించటం లేదు. కొందరు పంజాబీ డ్రస్సులు ధరించి హాజరవుతున్నారు. అయినా వారిని అడ్డుకోవటం లేదు. ఇదే ఇప్పుడు అధికారుల కొంప ముంచింది. గతంలోనూ హుండీ లెక్కింపుల్లో కొందరు సిబ్బంది చేతివాటాన్ని ప్రదర్శించారు. అప్పుడే వారిని పట్టుకుంటే ఇంతవరకు ఈ పరిస్థితి వచ్చేదికాదని పలువురు పేర్కొంటున్నారు.

● హుండీ ఆదాయం లెక్కింపు సమయంలో చోరీకి పాల్పడిన నలుగురిని పట్టుకునేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు దిగాయి. విజయనగరం వెళ్లాయి.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం (పాత చిత్రం)

యువతుల చిరునామాపై ఆరా తీశారు. అవి నకిలీగా గుర్తించారు. గురువారం ఆదిత్యాలయానికి ఎస్ఐ చిన్నంనాయుడు వెళ్లి అక్కడ సిబ్బందిని అడిగి యువతుల చిరునామాలు, ఫోన్ నెంబర్లు సేకరించారు. చిరునామా నకిలీ అయినా.. ఫోన్ నెంబర్లు సరిపోవటంతో వాటి ఆధారంగా వివరాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమైయ్యారు. వారిని ఎట్టకేలకు గురువారం రాత్రి అదుపులోకి తీసుకొని శ్రీకాకుళం తీసుకువచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

యువతా.. సేవలకు చేయూత

- సామాజిక అంశాలపై ప్రత్యేక శిక్షణ
- సేవా నైపుణ్యాలకు పదును
- ఎన్‌వైకే ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం
- ఐదు జిల్లాల నుంచి 120 మంది హాజరు



శిక్షణలో పాల్గొన్న ఎన్‌వైకే వలంటీర్లు

న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

వారంతా యువత. వారి సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి దోహదపడాలని.. అందుకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఉత్సాహంతో ముందుకు వచ్చారు. వారిలోని సేవా భావాన్ని మరింత ప్రోత్సహించేందుకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి విభాగం పరిధిలో పనిచేస్తున్న నెహ్రూ యువ కేంద్రం ముందుకొచ్చి వారి సేవా నైపుణ్యాల అభివృద్ధికి చర్యలు తీసుకొంటుంది. అందుకు ఏటా జిల్లాను కొన్ని బ్లాక్‌లుగా విభజించి వాటికో కార్యకర్తలను ఎంపిక చేసి వారికి శిక్షణ అందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ఏడాదికి సంబంధించి కొత్తగా ఎంపిక చేసిన ఐదు జిల్లాల కార్యకర్తలకు జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఎచ్చెర్ల మండలంలోని చిలకపాలెం సమీప శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలలో 15 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

120 మందికి శిక్షణ

శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల ఆరో తేదీ నుంచి 20వ తేదీ వరకూ 15 రోజుల పాటు కొత్తగా ఎంపిక చేసిన వలంటీర్లకు పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణలో శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, తూర్పుగోదావరి, యానాం జిల్లాలకు చెందిన 120 మంది వలంటీర్లు పాల్గొన్నారు. వీరికి రోజూ ఉదయం యోగ తరగతులతోపాటు 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

జిల్లా కమిటీ ద్వారా ఎంపిక

జిల్లాలో ఏవే బ్లాకుల్లో వలంటీర్ నియామకం చేపట్టనున్నారనేది ఎన్‌వైకే కార్యాలయం నుంచి ప్రకటన ఇచ్చి దరఖాస్తులు ఆహ్వానిస్తారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీ ఇంటర్వ్యూ చేసి వారిలో ఉన్న సేవాభావం, ఉత్సాహం, అంకితభావం ప్రాతిపదికగా ఎంపిక చేస్తారు. వీరిని ఒక ఏడాది వలంటీర్‌గా కొనసాగిస్తారు. ఏడాదిలో పనితీరు ఆధారంగా రెండో సంవత్సరం కూడా కొనసాగిస్తారు. ఈ రెండేళ్లలో నెలకు రూ.5 వేలు చొప్పున గౌరవ వేతనం కేంద్ర ప్రభుత్వం నుంచి అందిస్తారు.

ఈ అంశాలపై తర్ఫీదు

ఇప్పటి వరకూ విద్యార్థతలతోపాటు సేవ చేయాలన్న ఆలోచన ఉన్న యువతకు వారు సమాజంలో ప్రజలతో ఎలా సంబంధాలు మెరుగుపరుచుకోవాలి, సమాజం నుంచి ఏవిధంగా గౌరవం పొందాలి, సమాజంలో ఉన్న సమస్యల పట్ల ప్రజలను ఎలా చైతన్యం చేయాలి , వారిలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించటం, సేవా కార్యక్రమాలు చేసే విధానం, యువజన సంఘాల ఏర్పాటుతో పనిచేయటం వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.

★ జాతీయ సమగ్రతను పెంపొందించే అంశాలు , యువత బాధ్యత అనే అంశాలపై అవగాహన కల్పిస్తారు. బాధ్యతాయుత పౌరుడిగా తయారు కావటం, ఇతరులకు ఆదర్శంగా ఉండేందుకు ఎటువంటి వ్యక్తిత్వం అలవరుచుకోవాలనే అంశాలను శిక్షణ తెలియజేస్తున్నారు.

★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికం నిర్మూలనకు చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు చైతన్యం చేసి వారికి పథకాలు చేరువయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తెలియజేస్తున్నారు.

★ ప్రస్తుత సమస్యలను సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఒక యువకుడిగా , ఒక యువజన సంఘ సభ్యుడిగా ఎలా ముందుకు సాగాలనేది వివరిస్తున్నారు.

★ మారుతున్న కాలానుగుణంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించి వాట్సప్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి వివిధ రకాల సామాజిక మాధ్యమాలు అందరికీ ఉపయోగపడే అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినపుడు చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై శిక్షణ ఇస్తున్నారు. ఒక వలంటీర్‌గా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందుతుంది, నాయకత్వ లక్షణాలు పెంపొందించటంపై శిక్షణ ఇస్తున్నారు.

న్యాయ సదస్సులు నిర్వహించా



సమాజంలో చాలా మందికి న్యాయస్థానాలు, వాటి చట్టాలపై కనీస అవగాహన లేక న్యాయసేవలను అందుకోలేకపోతున్నారు. అందుకు మా గ్రామంలో ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించి అవగాహన కల్పించాను. వీటితోపాటు ప్రభుత్వం అందిస్తున్న పలు సేవలు మా గ్రామస్థులు అందుకోలేకపోతున్నారు. ప్రస్తుత వలంటీర్‌గా శిక్షణ పొంది రాబోయే రెండేళ్ళ శిక్షణలో నేర్చుకున్న అంశాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా నావంతు కృషిచేస్తాను.

– గొంప గోవింద్, తూర్పుగోదావరి.

సేవా కార్యక్రమాలు చేపట్టాలని



నాకు చిన్నప్పటి నుంచి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అంటే ఇష్టం. మా గ్రామంలో కూడా యువత చేపట్టే స్వచ్ఛభారత్, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాల్లో చురుగ్గా పాల్గొంటా. వలంటీర్‌గా ఎంపికకు దరఖాస్తు చేసి ఎంపికయ్యా. శిక్షణలో నేర్చుకున్న అంశాలతో సామాజిక సమస్యలపై పనిచేస్తాను.

– సూరపురెడ్డి దేవీప్రసాద్, శ్రీకాకుళం.

గిరిజన ప్రజల కోసం



మాది విశాఖపట్నంలోని గూడెకొత్తవీధి మండలం రంపుల గ్రామం. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది. అవి సక్రమంగా అందక, అవగాహన లేక గిరిజనుల్లో మార్పు రావటం లేదు. అందుకు ఆ దిశగా ఒక వలంటీర్‌గా సేవా చేయాలని చేరా. శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. నేర్చుకున్న అంశాలతో మరింత సమర్థంగా సేవా కార్యక్రమాలు చేసి గిరిజిన ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తాను.

– సీహెచ్ నరేష్, విశాఖపట్నం.

సంఘాలతో పనిచేస్తేనే ఫలితాలు



మా గ్రామంలో స్వచ్ఛభారత్, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్నా. యువకులు, మహిళల్లో చాలా వరకూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే దృక్పథం ఉన్నా సానుకూల వాతావరణం ఉండటం లేదు. అందుకు సేవాభావం ఉన్న వారందరినీ ఒక యువజన సంఘంగా తయారుచేసి సేవాకార్యక్రమాలు చేస్తే మంచి ఫలితాలు సాధించొచ్చు. అందుకు ఎన్‌వైకే వలంటీర్‌గా ఈ కార్యక్రమాలు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలుసుకొని ఇందులో చేరాను.

– ఎన్.శ్రావణి, తూర్పుగోదావరి

అందంగా... ఆహ్లాదంగా!!



అంగన్‌వాడీ భవనం

పూర్వప్రాథమిక విద్య కేంద్రాలు అందంగా రూపుదిద్దుకుంటున్నాయి. చిన్నారులను ఆకట్టుకునేలా భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా మండలంలోని డోలమడ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం ఇదీ. గోడలపై జంతువుల బొమ్మలు ఆకట్టుకునేలా చిత్రీకరించారు. తెలుగు అక్షరాలు, అంకెలు పెద్ద పరిమాణంలో రాయించారు. ఇకపై కొత్తగా పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ భవనాలను ఇదే తీరుగా నిర్మిస్తామని పంచాయతీరాజ్ ఈఈ ఎ.బి.వరప్రసాద్ తెలిపారు.

న్యూస్‌టుడే, పాలకొండ





లోపలి గోడలపై ఆకట్టుకునేలా చిత్రాలు

నిర్వాసితులను అరెస్టు చేయడం అన్యాయం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: వంశధార నిర్వాసితులను అరెస్టు చేయడాన్ని జిల్లా సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. సమస్యలను పరిష్కరించకపోగా పోలీసు బలగాలను దింపి గార్లపాడు తదితర గ్రామాలకు వెళ్లేదారులను మూసేయడం తగదన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని జిల్లా పార్టీ కార్యదర్శి బి.కృష్ణమూర్తి గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. పునరావాస చర్యలు పూర్తయిన తర్వాతే ప్రాజెక్టు పనులు చేపట్టాలన్నారు.

విద్యారంగ పరిరక్షణకు అలుపెరుగని పోరాటం

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గిరిధర్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సంక్షేమానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అలుపెరుగని పోరాటాలు చేస్తోందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ పేర్కొన్నారు. గురువారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సంపతిరావు కిశోర్‌కుమార్ మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్, ఉన్నత పాఠశాలలు, మండల, జిల్లా స్థాయిలో మహాసభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో డిసెంబర్‌లో జరగనున్న రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా కార్యదర్శి కె.వి.శ్రీరామ్మూర్తి, ఎం.లక్ష్మణరావు, క్రాంతికుమార్, రవికుమార్, రాజేశ్వరరావు, పెద్దిరాజు, మాధవరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



● ఉత్తమ ఆదర్శ పాఠశాలగా పొందూరు పాఠశాల ఎంపిక
● ఉపాధ్యాయుల కృషితో చక్కటి ఫలితాలు
● స్వాతంత్ర్యదిన వేడుకల్లో రాష్ట్ర సీఎం చేతుల మీదుగా అవార్డు ప్రదానం

ఆధునిక పద్ధతుల్లో ఆత్మీయ బోధన

వావిలపల్లిపేట (పొందూరు గ్రామీణం), న్యూస్‌టుడే

ప్రతిభకు పేదరికం అడ్డుకాదు.. విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైతే ఏమైనా సాధించవచ్చునని నిరూపిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు ఆ ఆదర్శ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు. గురువుల అంకితభావం, ఆధునిక పద్ధతుల్లో బోధన, ఆత్మీయ వాతావరణం వంటివి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకునేలా నడిపిస్తున్నాయి. ప్రతి ఏటా పదో తరగతి ఫలితాల్లో శత శాతం ఫలితాలను సాధించడంతో పాటు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఎ1 గ్రేడ్స్, అత్యధికంగా గ్రేడ్ పాయింట్లు సాధించడంతో 2016-17 సంవత్సరానికి జిల్లాలో ఉత్తమ ఆదర్శ పాఠశాలగా పొందూరు మండలంలోని వావిలపల్లిపేట వద్ద గల ఆదర్శ పాఠశాలను ఎంపిక చేశారు.

● 2016-17 విద్యా సంవత్సరానికిగాను పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణతతో ఉత్తమ ఫలితాలను సాధించడంతో ఉత్తమ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్) జిల్లాలోని 14 ఆదర్శ పాఠశాలల్లో పొందూరు మండలంలోని వావిలపల్లిపేట వద్ద గల ఆదర్శ పాఠశాల ఎంపికైంది. గత ఏడాది పదో తరగతి ఫలితాలకు సంబంధించి ఏపీఆర్ స్కూల్స్/ ఏపీఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్స్/ ఏపీటీడబ్ల్యూ స్కూల్స్/ ఏపీ మోడల్ స్కూల్స్ వంటి నాలుగు కేటగిరీల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలను ఉత్తమమైందిగా ఎంపిక చేస్తారు. ఎంపికైన పాఠశాలకు ఈ నెల 15న తిరుపతిలోని ఎస్వీ యూనివర్శిటీలో జరగనున్న స్వాతంత్ర్య దిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డును పాఠశాల ప్రిన్సిపల్‌కు అందజేయనున్నారు.

పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు

● 2016-17 సంవత్సరానికి సంబంధించి పాఠశాలలో పదో తరగతిలో 73 మంది పరీక్షకు హాజరై శత శాతం ఫలితాలను సాధించారు. ఇందులో ఏడుగురు విద్యార్థులు పది పాయింట్లు సాధించడంతో పాటు 9 గ్రేడ్ పాయింట్లు దాటిన విద్యార్థులు మొత్తం 52 మంది ఉన్నారు. వీరిలో మొత్తం 17 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లను సాధించడం విశేషం. ● 2015-16 సంవత్సరంలో కూడా పదో తరగతిలో 69 మంది పరీక్షలకు హాజరై శత శాతం ఫలితాలను సాధించారు. వీరిలో 9 గ్రేడ్ పాయింట్లు దాటిన విద్యార్థులు 16 మంది ఉన్నారు. అంతేకాక నలుగురు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. అలాగే బి.గౌతమి అనే విద్యార్థిని ప్రతిభ అవార్డుకు ఎంపికైంది. ● ప్రతి ఏటా జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక పాఠశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రతి ఏటా జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు విద్యార్థులు ఎంపిక అవుతుండటం గమనార్హం. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువు పూర్తిచేసేవరకు ఏటా రూ.6 వేల చొప్పున వారి బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు. 2013-14లో అయిదుగురు, 2014-15లో నలుగురు, 2015-16లో ఏడుగురు, 2016-17లో నలుగురు విద్యార్థులు జాతీయ ప్రతిభ ఉపకార వేతనాలకు ఎంపిక అయ్యారు.

ఎంతో సంతోషంగా ఉంది



పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించినందున జిల్లాలో ఉత్తమ ఆదర్శ పాఠశాలగా ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉంది. వరుసగా రెండు సంవత్సరాలు కూడా శత శాతం ఉత్తీర్ణత సాధించాం. అంతే కాకుండా ఈ ఏడాది అత్యధికంగా 17 మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ సీట్లను సాధించడం చాలా ఆనందంగా ఉంది. ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులతో కలిసి ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలుపరచడంలో విజయం సాధించాం. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోనుండటం నిజంగా గొప్ప విషయం. **–ఐ.మార్తాతిలకం, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్, వావిలపల్లిపేట**



మేమూ... పాఠాన్ని బోధించగలం

● లిటిల్ టీచర్లుగా గిరిజన విద్యార్థినులు
● మన టీవీ కార్యక్రమంలో మన్యం విద్యార్థినులకు అరుదైన అవకాశం

రాష్ట్ర స్థాయిలో సాంఘిక, గిరిజన సంక్షేమశాఖ గురుకులాల ఆధ్వర్యంలో నిర్వహించే మన టీవీ కార్యక్రమంలో సీతంపేట ఐటీడీఏ పరిధిలోని గిరిజన గురుకుల విద్యార్థులు భాగస్వాములవుతున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకుల మాదిరిగా తాము పాఠాలు బోధించగలమని నిరూపిస్తున్నారు వారు. ఎలాంటి భయమూ.. తడబాటు లేకుండా ఏకంగా లైవ్ టెలికాస్ట్‌లో ముప్పావు గంట, గంట పాటు ఎంచుకున్న అంశంపై అనర్గళంగా స్టూడియోలో లిటిల్ టీచర్లుగా బోధిస్తూ(ప్రదర్శన) ఔరా అనిపించుకుంటున్నారు. అటువంటి విద్యార్థినులపై 'న్యూస్‌టుడే' కథనం.

– న్యూస్‌టుడే, సీతంపేట

గత కొన్నాళ్లుగా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మన టీవీలో చిన్నారుల బోధన కార్యక్రమం నిర్వహిస్తున్నప్పటికీ గతేడాది నుంచి గిరిజన సంక్షేమ శాఖ(గి.సం.శా.) గురుకుల విభాగం సైతం నిర్వహిస్తుంది. సీతంపేటలోని గి.సం.శాఖ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని పి.లోకేశ్వరి బుధవారం హైదరాబాద్‌లో డా. బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లోని స్టూడియోలో ప్రత్యక్ష ప్రసారం(లైవ్ టెలికాస్ట్) ద్వారా మన టీవీ కార్యక్రమంలో 'సాంఘికశాస్త్రంలో ప్రొడక్షన్ అండ్ ఎంప్లాయ్‌మెంట్' అంశంలో లిటిల్ టీచర్‌గా బోధించింది. గతేడాది(2016లో) సైతం ఇదే పాఠశాలకు చెందిన పి.కృపారాణి(గతేడాది 9వ తరగతి) అనే గిరిజన విద్యార్థిని 'గణిత శాస్త్రంలో వాస్తవ సంఖ్యలు' అంశంపై ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన టీవీ కార్యక్రమంలో బోధించింది. సీతంపేటకు చెందిన గి.సం.శాఖ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు సైతం ముగ్గురు మన టీవీలో భాగస్వాములయ్యేందుకు అవకాశం పొందారు. వీరు ఈ వారంలోనే ఒక్కొక్కరు ఒక్కో రోజు చొప్పున లిటిల్ టీచర్లుగా అవతారమెత్తనున్నారు. ఈ ఏడాది ఎంపికయిన వారు అంశాలపై స్టూడియోలో అనర్గళంగా బోధించాలి. రాష్ట్రం మొత్తం మీద ఉన్న గురుకులాల విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించడంతో పాటు సబ్జెక్టు నిపుణులు, అధికారులు అంతా పరిశీలిస్తారు కనుక ఎలాంటి తప్పు లేకుండా లిటిల్ టీచర్ బాధ్యతను చక్కగా నిర్వర్తించాలి. దీనిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

లక్ష్యం.. ఆశయం ఇది..

● విద్యార్థుల్లో భయాన్ని పూర్తిగా పోగొట్టడం. ● వారిలోని తెలియని నైపుణ్యం గురించి తెలియజేయడం. ● సబ్జెక్టుపై మరింత అవగాహన పెంచడం.

ఇలా చేయాలి

● టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఉపయోగించి బోధించాలి. ● చార్టులు, గ్రాఫ్‌లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బోధన చేయాలి. ● ఉదాహరణలు, అన్వేషణ వంటివి చెప్పాలి. ● ఇలా కొద్ది మంది విద్యార్థులు మన టీవీ ద్వారా లైవ్ టెలికాస్ట్‌లో కనిపించడం వల్ల మిగతా విద్యార్థుల్లోనూ స్ఫూర్తి కలిగి ఇలా అనేక మంది ముందుకు వచ్చేందుకు వీలుంటుందని భావించి ఈ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టారు.

ఉపాధ్యాయుల మాదిరిగా బోధించే అవకాశం

లిటిల్ టీచర్ అనేది ఉపాధ్యాయుడి మాదిరిగా బోధించే కార్యక్రమం. స్టూడియో ముందు కనీసం 45 నిమిషాల పాటు బోధించాలి. దీంతో ఎలాంటి భయమూ, ఫీలింగ్ లేకుండా ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు జీవితంలో ఇది ఉపయోగపడుతుంది. పదో తరగతి చదివే సమయంలో ఇతరులు లిటిల్ టీచర్లుగా బోధించిన తీరును చూశాను. దీని వల్ల అవగాహన ఉంది. రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాను. ఇప్పటికే చాలా నేర్చుకున్నాను. మిగతాది నేర్చుకొని ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ నెల 16వ తేదీన గుండె నిర్మాణంపై మన టీవీలో బోధించనున్నాను.
–జె.డిల్లీశ్వరి,బైపీసీ, ఇంటర్ ద్వితీయ సంవత్సరం, గి.సం.శాఖ బాలికల గురుకుల కళాశాల, సీతంపేట



సీనియర్స్ విభాగంలో 22 మంది ఎంపిక

రాష్ట్రం మొత్తంగా సీనియర్స్ విభాగంలో 22 మంది విద్యార్థులు మన టీవీ కార్యక్రమంలో లిటిల్ టీచర్లుగా ప్రదర్శన ఇచ్చేందుకు ఎంపికయ్యారు. వీరిలో లోకేశ్వరిది మూడో పేరు కావడం విశేషం. 9, 10, ఇంటర్ విద్యార్థులను సీనియర్స్ విభాగంగా పరిగణించి ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో ఇలా బోధన ఇచ్చేలా చర్యలు చేపడతారు. జూనియర్స్ విభాగానికి సంబంధించి 6 నుంచి 8వ తరగతి వరకు గల విద్యార్థులను గుర్తించి అక్టోబరు నెల నుంచి డిసెంబరు మధ్యలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా బోధన చేసేలా చూస్తారు. పాఠశాల స్థాయిలో వీరిని ఎంపిక చేసి జిల్లా, జోనల్ స్థాయిలో స్క్రీనింగ్ చేసి అక్కడ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తారు.

బోధించిన వారిని స్ఫూర్తిగా తీసుకున్నా..



గతేడాది మన టీవీ ద్వారా బోధించిన లిటిల్ టీచర్లను స్ఫూర్తిగా తీసుకున్నాను. తాను సైతం వారిలా ప్రదర్శన ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చి ఎంపికలో పాల్గొని రాష్ట్ర స్థాయికి చేరి బుధవారం లైవ్ టెలీకాస్ట్‌లో సాంఘికశాస్త్రానికి సంబంధించి ప్రొడక్షన్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ అంశంపై లిటిల్ టీచర్‌గా బోధించాను. సుమారు గంట పాటు ఈ అంశంపై మన టీవీలో బోధించాను. నా ప్రోగ్రాంను ముందుగా ఓ కమిటీ పరిశీలించింది. అయిదు నిమిషాల ముందు ఒక కార్డు చూపించారు. అలా చూపించిన తరవాత ప్రోగ్రాం ప్రారంభించాలని సూచించారు. అలాగే ప్రారంభించాను. అంతా బాగుందని అన్నారు. అయిదు చార్టులు తీసుకున్నాను. టీచింగ్ లెర్నింగ్ మెటీరియ్‌ను ఉపయోగించాను. గైడ్ టీచర్‌గా ఎస్.లక్ష్మీనారాయణ వ్యవహరించారు. మాది భామిని మండలం మనుమకొండ గ్రామం. తండ్రి పత్తిక మాస, తల్లి దులేంత్రిమిలు. మాది నిరుపేద కుటుంబం.
–పత్తిక లోకేశ్వరి, మన టీవీలో లైవ్ టెలీకాస్ట్ ఇచ్చిన గిరిజన విద్యార్థిని, పదో తరగతి, గి.సం.శాఖ బాలికల గురుకుల పాఠశాల, సీతంపేట

☛ సీతంపేటలోని గిరిజన సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కె.అమీల గణితంలో త్రికోణమితి అంశం(సబ్జెక్టు) బోధించేందుకుగాను బయలుదేరి వెళ్లింది. ఈ నెల 11వ తేదీ (శుక్రవారం)న మన టీవీలో ఈ ప్రదర్శన ఇవ్వనుంది.

గతేడాది మన టీవీలో ప్రదర్శన ఇచ్చా



ఆంగ్ల భాషలో గతేడాది 9వ తరగతి చదివిన తాను అప్పుడు గణిత శాస్త్రానికి సంబంధించి వాస్తవ సంఖ్యలు అంశంపై లిటిల్ టీచర్‌గా మన టీవీలో బోధించాను. దానికి ముందు వారం రోజుల పాటు తర్ఫీదు పొందాను. అయిదు చార్టులు తయారుచేసి తీసుకువెళ్లాను. మూడు సార్లు డెమో బోధన ఇచ్చాను. అన్నీ చెప్పమన్నారు. అవన్నీ క్లిపింగ్‌ల మాదిరిగా తయారుచేశాను. పాఠశాలకు చెందిన ఏకరూప దుస్తుల్లోనే ఉంచినప్పటికి మేకప్ చేసి స్టూడియోలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రదర్శన ఇప్పించారు. చాలా ఆనందంగా ఫీలయ్యాను. చక్కగా బోధించాను. మాది హిరమండలం మండలం పూనుపేట గ్రామం. తండ్రి సూర్యనారాయణ మృతి చెందగా అమ్మ చిన్నమ్మి వ్యవసాయ కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. అక్క అశ్వని సివిల్ ఇంజినీరింగ్, మరో సోదరి రోహిణి ఉపాధ్యాయ శిక్షణ పొందారు. నాకు గైడ్ టీచర్‌గా జె.రాము వచ్చారు.
–పి.కృపారాణి, గతేడాది మన టీవీలో లైవ్ టెలికాస్ట్ ఇచ్చిన విద్యార్థిని, పదో తరగతి, గి.సం.శాఖ బాలికల గురుకుల పాఠశాల, సీతంపేట

విద్యార్థుల్లో భయాన్ని పూర్తిగా పోగొట్టేందుకే..

విద్యార్థుల్లో భయాన్ని పూర్తిగా పోగొట్టేందుకే మన టీవీ కార్యక్రమం అమలు చేస్తున్నారు. గతంలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల్లోని విద్యార్థులతో ఇది అమలు చేసేవారు. గతేడాది నుంచి గిరిజన గురుకుల విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యం బయటకు రావడంతో పాటు వారిలో అవగాహన మరింత పెరుగుతుంది. పాఠశాల, కళాశాలల స్థాయి నుంచి ఇద్దరు, ముగ్గురు ఇలా వెళ్లడం వల్ల మిగతా వారిలోనూ స్ఫూర్తి కలుగుతుంది. వారిలానే తాము అలా బోధించాలని భావిస్తారు. దీని వల్ల భవిష్యత్తులో పై చదువులు, ముఖాముఖీలకు వెళ్లే సమయంలో నిర్భయంగా ఎదుర్కొనే శక్తి పొందుతారు. సీనియర్స్ విభాగంలో రాష్ట్రం మొత్తంగా 22 మంది ఎంపికయ్యారు. వారిలో మా పాఠశాల విద్యార్థిని లోకేశ్వరి మూడో విద్యార్థిని. జూనియర్స్ విభాగంలోనూ ఇద్దరు ఎంపికవ్వనున్నారు. ఇలాంటి వాటిలో విద్యార్థులు పోటీపడి ముందుకు రావాలి. ఆ విధంగా వారిని చైతన్యపరుస్తున్నాం.
–కె.సురేశ్, ప్రిన్సిపల్, గి.సం.శాఖ బాలికల గురుకుల పాఠశాల, సీతంపేట





అధికారుల పిలుపుకోసం పోలాకి ఎంపీడీవో కార్యాలయం బయట ఎదురుచూస్తున్న నిరుద్యోగులు


ఈ నిరీక్షణ.. రుణం కోసం

జిల్లాలోని పలు మండల పరిషత్తు కార్యాలయాల్లో గురువారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు కార్పొరేషన్‌ల రుణాలకు సంబంధించి అధికారులు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు ముఖాముఖీలు నిర్వహించారు. వందల సంఖ్యలో నిరుద్యోగులు ముఖాముఖీల కోసం ఆయా కార్యాలయాల్లో హాజరయ్యారు. మండల అధికారులతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు ముఖాముఖీల నిర్వహణకు హాజరయ్యారు. అయితే నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆయా కార్యాలయాలు నిరుద్యోగులతో కిటకిటలాడాయి. అధికారుల పిలుపు కోసం నిరుద్యోగులు గంటల తరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. అందుకు మచ్చుతునక ఈ దృశ్యాలే. **–న్యూస్‌టుడే, పోలాకి, జలుమూరు**



జలుమూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద..

● ఇక పల్లెబాటలో అధికారులు ● అక్కడే రాత్రి నిద్ర చేసి..
● ప్రభుత్వ పథకాల పరిశీలన ● లోటు పాట్లు సరిదిద్దేందుకు చర్యలు



పల్లెకు పోదాం... చలో చలో

న్యూస్‌టుడే–రాజాం

నిధులు ఇస్తున్నారు.. ఖర్చు చేస్తున్నాం.. పథకాలు మంజూరు చేస్తున్నారు.. వాటిని ప్రజలకు చేరవ చేస్తున్నాం.. ఇంత వరకే అధికారుల పనితీరు పరిమితమవుతోందని ప్రభుత్వం గుర్తించింది. ఇలా కాకుండా పూర్తి స్థాయి పారదర్శకతకు నిర్ణయించింది. అధికారులను పల్లెలకే పంపుతోంది. అక్కడే నిద్రపోయి ప్రజలతో మమేకమవ్వాలి. జనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గుర్తించాలి. పథకాల్లో లోటు పాట్లు తేల్చాలి. వాటిని సరిదిద్దేందుకు ప్రత్యామ్నాయాలు చూడాలి. జిల్లా కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఇక పల్లెబాట పట్టాల్సిందేనని ప్రభుత్వం నిర్దేశించింది.

నాలుగు గదుల మధ్య అధికారులు కూర్చుంటే క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలియదు. ఏటా రూ.వేల కోట్లు ప్రభుత్వ ఖజానా నుంచి విడుదలవుతున్నాయి. అభివృద్ధి పనులకు వీటిని కేటాయించి ఖర్చులు చూపుతున్నారు. అయినా ఇంకా సమస్యలే కనిపిస్తున్నాయి. సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున మంజూరవుతున్నాయి. ఇంకా అర్హులకు అందడం లేదని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. ఏటా లక్షల్లో అర్జీలు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నమోదవుతున్నాయి. ఎందుకీ పరిస్థితి ఎదురవుతోంది. ఎన్నో కార్యక్రమాలతో అధికారులు ప్రజల్లోకి వెళ్తున్నా.. అవన్నీ గంటకో గడియకో పరిమితమవుతున్నారు. జనం ఘోష వినడానికి, వారి సమస్యలు తెలుసుకోవడానికి పనికి రావడం లేదు. హడావిడి కార్యక్రమాలతో పెద్దగా ప్రయోజనం రావడం లేదని సర్కారు గుర్తించింది. అందుకే అధికారులను పల్లెబాట పట్టించాలని నిర్ణయించింది. 'ప్రజలే ముందు' కార్యక్రమంలో భాగంగా రాత్రి బస పల్లెల్లో చేయాలని ఆదేశించింది. మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు గ్రామాల్లోనే బస చేయనుండటంతో స్థానికంగా ఏం జరుగుతుందో తెలుస్తుంది. పాలనకు మరింత మెరుగులు దిద్దుకొనేందుకు వీలవుతుంది.

ప్రజలకు ఊరట

అధికారులు రాత్రి వేళల్లో బస చేసే కార్యక్రమం గతంలో నిర్వహించినా అది మూణ్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో 1,100 పంచాయతీలున్నాయి. ఎక్కడ ఏం జరుగుతోందో తెలుసుకోవాలంటే క్షేత్ర స్థాయి నివేదికలే దిక్కవుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇందులో వాస్తవ పరిస్థితి ఉండటం లేదన్న వాదన వినపడుతోంది. రాజకీయ ఒత్తిళ్లతో తిమ్మిని బమ్మిని చేస్తున్న ఘరానా ఘనులు ఉన్నారు. అందుకే జిల్లా కలెక్టర్ నుంచి మండల స్థాయి అధికారుల వరకు రాత్రివేళ పల్లెలను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. పనులన్నీ ముగించుకొని కూలీలు, ప్రజలు గ్రామాల్లోనే ఉంటారు కనుక వారి జీవన విధానం, ఇతరత్రా సమస్యలు అధికారులు ప్రత్యక్షంగా చూడొచ్చు. ప్రభుత్వ పథకాలు ఎంత వరకు ప్రజలకు చేరవయ్యాయి? ఇంకా ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామాల్లో సమస్యలు, మౌలిక వసతుల తీరు ఇలా ప్రతీ అంశాన్ని పరిశీలించడానికి వీలవుతుంది. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వేదికవుతుంది. జిల్లా కలెక్టర్ తప్పనిసరిగా వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలి. ఒక్క రాత్రి తప్పనిసరిగా బస చేయాలి. డివిజన్, మండల స్థాయి అధికారులు 20 రోజుల వరకు గ్రామాలకు వెళ్లవలసి ఉంటుంది.



వాస్తవ పరిస్థితి గుర్తించేందుకే..

పల్లెల్లో వాస్తవ పరిస్థితి గుర్తించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును అధికారులు పరిశీలిస్తారు. వాటిపై సమీక్షిస్తారు. లోపాలను గుర్తించి సరిదిద్దాల్సిన బాధ్యత అధికారులదే. స్థానికంగా ఉన్న పరిస్థితులపై స్థానికులతో కలిసి అధికారులు అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఏటా వివిధ విభాగాల ద్వారా రూ.వేల కోట్లు అభివృద్ధి పనులకు కేటాయిస్తోంది. జిల్లాలో నెలకు 2.89 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నారు. ఏడాదికి 12,500 చొప్పున ఇళ్లు మంజూరు చేస్తున్నారు. పట్టణాల్లో అయితే అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కిందే ఏకంగా జిల్లాలో రూ.500 కోట్లకు పైగా ఖర్చు ప్రభుత్వం చేస్తోంది. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు సమకూర్చుతోంది.

ప్రతి నెలా నివేదికలు

అధికారులు పరిశీలించిన అంశాలు, గుర్తించిన సమస్యలు, పరిష్కరించిన తీరు తదితర వాటిపై ప్రతి నెలా ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంటుంది. రాష్ట్ర మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలోని ఐటీశాఖ ఇప్పటికే దీని కోసం ఒక వెబ్‌సైట్‌ను సైతం రూపొందిస్తోంది. అధికారుల నివేదికలను ఇందులో పొందుపరుస్తారు. వచ్చే రెండేళ్లలో సాధారణ ఎన్నికలను ఎదుర్కోబోతున్న నేపథ్యంలో మరింత మెరుగైన పాలన ప్రజలకు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

పోటీల్లో రాణిస్తూ.. ప్రతిభ చూపుతూ..



● 'నవోదయ'లో దక్షిణ భారత స్థాయి బాలికల క్రికెట్ పోటీలు
● క్రీడలో ప్రావీణ్యం చూపుతున్న వివిధ నవోదయ విద్యాలయాల విద్యార్థినులు

నవోదయ విద్యాలయాల్లో చదువుకుంటున్న బాలురకు తామేమీ తీసిపోమని పలు విద్యాలయాల బాలికలు నిరూపిస్తున్నారు. విద్యాలయాల్లో నిత్యం క్రికెట్ సాధన చేస్తూ ప్రాంతీయ, జాతీయ స్థాయి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్.ఐ.) పోటీల్లో పాల్గొని విజయాలను సాధిస్తున్నారు. ఈ విద్యాలయాల్లోని బాలికలు కేవలం చదువులకే పరిమితం కాకుండా వివిధ క్రీడల్లో పాల్గొంటూ ముందుకు దూసుకుపోతున్నారు. సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం నుంచి రెండు రోజుల పాటు దక్షిణ భారత స్థాయిలో బాలికల క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలికలతో అఖిల భారత స్థాయిలో క్రికెట్ పోటీలను ఆడించేందుకు అర్హులైన బాలికలను ఎంపిక చేసి అండర్-14, అండర్-17, అండర్-19 కేటగిరీల్లో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన బాలికలను ఎంపిక చేసి త్వరలో గుజరాత్‌లో జరిగే క్రికెట్ పోటీలకు పంపించనున్నారు. ఆంధ్రా మహిళా అసోషియేషన్ నుంచి వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళా కోచ్‌ల పర్యవేక్షణలో జరుగుతున్న క్రికెట్ పోటీలను ముందుగా వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి, యానాం, అండమాన్, లక్షద్వీప్‌ల్లోని వివిధ జిల్లాలకు చెందిన పలు నవోదయ విద్యాలయాల బాలికలు పాల్గొంటున్నారు. ఈ పోటీల సందర్భంగా పలువురు విద్యార్థినులు తమ క్రీడా ప్రతిభపై వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. **– న్యూస్‌టుడే,సరుబుజ్జిలి**


క్రికెట్‌లో రాణిస్తున్నా..

నేను ప్రకాశం జిల్లాలో నవోదయ విద్యాలయంలో చదువుకుంటున్నాను. మా విద్యాలయంలో క్రికెట్ కోచ్ ఇస్తున్న తర్ఫీదుతో క్రికెట్‌లో రాణిస్తున్నాను. 2012లో నవోదయలో ప్రవేశం పొంది, పదో తరగతిలో జోనల్, జిల్లా స్థాయిలో గుంటూరు, 2016లో విశాఖపట్నంలో నిర్వహించే జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్.జి.ఎఫ్.ఐ.)కు ఎంపికై మధ్యప్రదేశ్‌లో నిర్వహించే సెమీఫైనల్ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాను. దేశ జాతీయ స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యేలా కృషి చేస్తా. **–ఎస్.చంద్రకళ, ఇంటర్మీడియట్ విద్యార్థిని, ప్రకాశం జిల్లా**



ఆనందంగా ఉంది

దక్షిణ భారత స్థాయిలో వెన్నెలవలస జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. 2013లో నవోదయలో ప్రవేశం పొంది 2014 నుంచి క్రికెట్ ఆటలో తర్ఫీదు పొందుతున్నాను. వివిధ జిల్లాల్లో నిర్వహించే క్రికెట్ అండర్-14, 17, 19 జిల్లా, జోనల్, జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాను. 2016లో విశాఖపట్నంలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్.ఐ. పోటీల్లో పాల్గొన్నాను. **–బి.జాహ్నవి, పదో తరగతి విద్యార్థిని, విజయనగరం జిల్లా**



ఆటలో మెలకువలు నేర్చుకున్నా



వెన్నెలవలస నవోదయ విద్యాలయంలో చదువుతున్నాను. క్రికెట్ కోచ్ ఇచ్చిన తర్ఫీదులో ఆటలో మెలకువలు నేర్చుకున్నాను. విశాఖపట్నం,విజయనగరం,శ్రీకాకుళం నవోదయ విద్యాలయాల్లో . జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని విజయాలు సాధించుకున్నాను. దీంతో మధ్యప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్‌లలో నిర్వహించే ఎస్.జి.ఎఫ్.ఐ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాను. ఎప్పటికైనా క్రికెట్‌లో జాతీయస్థాయిలో రాణించి, ఉన్నత స్థాయికి ఎదగాలని ఉంది. **–కె.సౌమ్య, పదో తరగతి విద్యార్థిని, శ్రీకాకుళం జిల్లా**

క్రికెట్ అంటే ఎంతో ఇష్టం

క్రికెట్ అంటే నాకు ఎంతో ఇష్టం. నవోదయ విద్యాయలంలో చేరినప్పటి నుంచి సీనియర్ బాలికలను చూసి క్రికెట్ ఆడాలనిపించింది. దీంతో క్రికెట్ కోచ్ ఆధ్వర్యంలో సాధన చేస్తున్నాను. ఇప్పటివరకు గుంటూరు, విశాఖపట్నం, విజయవాడ జిల్లాల్లో నిర్వహించిన జిల్లా, జోనల్, జాతీయ స్థాయి క్రికెట్ పోటీల్లో పాల్గొని విజయం సాధించాను. 2016లో మధ్యప్రదేశ్‌లో నిర్వహించే ఎస్.జి.ఎఫ్.ఐ క్రికెట్ పోటీల్లో పాల్గొన్నాను. దేశ జాతీయ స్థాయి జట్టుకు ఎంపికయ్యేలా కృషి చేస్తా. **–బి.అరుణాబాయ్, పదో తరగతి విద్యార్థిని, ప్రకాశం జిల్లా**



CLASSIFIEDS

REAL ESTATE

PLOT FOR SALE

TO-LET

COMMERCIAL

శ్రీకాకుళం చిన్నబజార్ రోడ్డులో కళానికేతన్ పక్కన G+1, 1000 Sft గల కమర్షియల్ బిల్డింగ్ ఆఫీస్/ షోరూమ్స్/ షాప్స్‌కు అనువైనది అద్దెకు/ లీజుకు ఇవ్వబడును. ✆ 9642518569, 8328088043.

JOBS

ప్రముఖ MNC హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో ఫుల్/ పార్ట్ టైమ్ పనిచేయుటకు ఆసక్తిగల యువతీయువకులు కావలెను. అర్హత: 10th పాస్. వయస్సుతో సంబంధం లేదు. సంప్రదించండి. 9550118114.

శ్రీకాకుళంలో ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ANM's, GNM's కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. 9160040038.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెII 20 వేలు పైగా ఆII, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కంII, వైజాగ్, ✆ 77940 62711.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) చేయండి. తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్, సాయి విగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788, (నో ఛార్జెస్).

సత్యదేవ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆII, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సంII బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 77994 70139.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, ✆ 99630 02088.

తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మిషన్స్ కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. శ్రీ లలిత కుటీర పరిశ్రమ, అనకాపల్లి, ✆ 99853 82950, 99517 03469, (నో ఛార్జెస్).

పేపర్ & థర్మాకోల్ ప్లేట్స్ తయారు చేయు హైడ్రాలిక్ & ఆటోమెటిక్ మెషిన్లు ఆఫర్ రేట్లలో అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైనది కొంటాం. అగ్రిమెంట్ కలదు. శ్రీ సాయిలక్ష్మి, ✆ 79957 43512.

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

EDUCATION

ఆంధ్రాలోనే డాక్టర్ (B.A.M.S.) చదివేందుకు సీటు గ్యారంటీ Guideline in Management అతి తక్కువ ఖర్చుతో ఫోన్: ✆ 9247898264.

HEALTH CARE

REAL ESTATE

100% లోన్స్ సదుపాయంతో వుడా లేఅవుట్స్‌లో హైవేకి 1KM దూరంలో ప్లాట్స్ కలవు. కొనదలచినవారు మరియు మార్కెటింగ్ చేయదలచుకున్నవారు Con: 8332933269, 7036783677.

1 రూపాయి బుకింగ్‌తో తగరపువలసలో పేరమ్ గ్రూపులో ప్లాట్స్ కలవు. లోన్ సదుపాయం కలదు. బుకింగ్ చేయదలచుకున్నవారు మరియు మార్కెటింగ్ చేయాలనుకున్నవారు Con: 8332933269, 7036783677.

FLAT FOR SALE

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ. 16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

PLOT FOR SALE

Etcherla: VUDA App with gated comm. plots for sale at Etcherla Beside Ambetkar University & Kesavareddy School. ✆ 9505893333, 8341600888.

Etcherla, Kesava Reddy School Backside, Very Nr. to NH-5 New Venture Vuda approved plots for Sale. 75% Bank Loans ✆ 9492114229, 9866072663.

267 SqYds S/F Plot for sale. Sai Ram Meadows Gated Community @ Denkada Main Road, VZM. ✆ 7993863745, 7997633456.

శ్రీకాకుళం కేశవరెడ్డి స్కూల్ ప్రక్కన NH-16 ఆధునిక సౌకర్యాలతో Vuda Approved Layout నందు Plots బ్యాంక్‌తో అమ్మకం చరణ్ గ్రూప్ ✆ 7337513338, 9640178437.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి, వడమ జంక్షన్ ఆనుకొని E/F 10'x10' RCC Roof Slab Shops అపార్ట్‌మెంట్ పద్ధతిన అమ్మకము. సంప్రII 9848034900.

PROPERTY FOR SALE

తలపద్రలో పలాస రైల్వే క్రాసింగ్ గేట్ సమీపాన 20 మూరల వెడల్పు/ 40 అడుగుల పొడవుగల చదునైన భూమి రూ. 7,60,000.00 లకు అమ్మబడును. ✆ 09476002430

TO-LET

అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగా గాని విడిగా గాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

JOBS

Hyd లో 5 Star Hotels లో క్యాటరింగ్ బాయ్స్/ గర్ల్స్ & హెల్పర్స్, సెIIగార్డ్స్ సూIIవైII కావలెను. జీII 9000-14000/- రూం+ భోజనం ఫ్రీ చదువులేకున్నా ✆ 9133033175/ 8885200700.

హోం బేస్డ్ డాటా ఎంట్రీ. కంప్యూటర్ ఉన్నవారు ఇంటి వద్దనే ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్ పేజ్ టైపింగ్ వర్క్ చేయుటకు కావలెను. పేజ్‌కు రూ. 80/-. నెలకు 8K-16K సంపాదన. సంప్రII 8523087027.

ప్రముఖ లిII కంపెనీలలో పనిచేయుటకు సూపర్ వైజర్లు, హెల్పర్లు, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీతం: 16 వేలు + OT, రూము+భోజనం ఫ్రీ. స్పందన సర్వీసెస్. 9618961130.

Kalpana Service Agency ప్రైవేట్ Outsorsing House keeping Contractor, Companies, Pharma Companies ఎక్కడైనా Placement ఇవ్వబడును. సెల్: 7036758023.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, పలాస, బొబ్బిలి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంIIలో హెల్పర్స్, ప్యాకర్స్, సెIIగార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీII 12,600/- to 18,000/- ✆ 9121572707.

హైదరాబాద్‌లోని ప్రముఖ సంస్థలో పనిచేయుటకు 10th లోపు/ ITI చదివిన 25 సంIIలోపు (M) కావలెను. ఆకర్షణీయమైన జీతం, ESI, PF. ఇంటర్వ్యూ: 11-8-17, 4 pm - 6 pm, హోటల్ రాయల్ ఫోర్ట్, కోటగుమ్మం, రాజమండ్రి లేదా ది. 13-8న హైదరాబాద్‌కు హాజరుకాగలరు. సెల్: 97005 70574.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

శ్రీకాకుళం డే & నైట్ జంII ప్రముఖ దంతవైద్యశాల నందు పనిచేయుటకు అసిస్టెంట్స్ (M/F) కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్రII 9866517242, 08942-223224.

కాల్‌సెంటర్స్‌లో BPO'sగా పనిచేయుటకు ఇంటర్/ ITI/ డిప్లమో అభ్యర్థులు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఆగస్టు 11, 12 తేదీల్లో శ్రీకాకుళం. సంII 8142914325.

జనరేషన్ యువ ఆశ్రమంలో పనిచేయుటకు వార్డెన్స్, ఫీల్డు కోఆర్డినేటర్స్, ఇన్‌ఛార్జెస్ కావలెను. బేసిక్ జీII7500/-+ భోజనం+ వసతి Qlf: any డిగ్రీ. ✆ 7799664255 బిర్లా జంక్షన్.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & Dip (ఆల్‌బ్రాంచెస్), ITI (ఆల్‌ట్రేడ్స్), సేఫ్టీ B.Sc కెమిస్ట్రీ ప్రొడక్షన్, Lab అసిస్టెంట్స్, అడ్మిన్. 40 Yrs (Exp) జీ: 10-40 వేలు. ✆ 7993503039.

ప్రముఖ ఎడ్యుకేషనల్ HR కన్సల్టెన్సీలో పనిచేయుటకు లేడి కంప్యూటర్ ఆపరేటర్ & HR మేనేజ్‌మెంట్ ట్రైనీస్ కావలెను. అర్హత: డిగ్రీ/ MBA-HR. సంప్రII: MIG-300, Opp: ZP, APHB కాలనీ, SKLM. 9533342719.

TOURS & TRAVELS

13 రోII రాజస్థాన్ యాత్ర: జైపూర్, అజ్మీర్, పుష్కర్, జోధ్‌పూర్, జైసల్మీర్, బిక్నీర్, అంబాజీ, ఉదయ్‌పూర్, మౌంటఅబు:- రైల్లో యాత్ర తేది 16-11-2017, మనిషి ఒక్కరికి 17499/- Sreeman Travels, VSP. 9949386768, 9963186928.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నవోదయం.. ఆకుపచ్చమయం


విద్యాలయంలో పెంచుతున్న కొబ్బరి చెట్లు


కాయలతో బొప్పాయి మొక్కలు


ఎటుచూసినా హరిత అందాలు


పచ్చని చెట్ల మధ్య నవోదయ విద్యాలయం

పచ్చని చెట్లు.. చల్లని గాలి.. అందమైన కొండలు.. విశాలమైన ప్రదేశం.. ఆహ్లాదకరమైన వాతావరణంతో సరుబుజ్జిలి మండలంలోని వెన్నెలవలస నవోదయ విద్యాలయం వివిధ రకాల పచ్చని మొక్కలతో ప్రత్యేకతను సంతరించుకుంది. విద్యాలయంలో ఎటువైపు చూసినా దట్టంగా అందమైన పచ్చని చెట్లే కనిపిస్తాయి. విద్యాలయం ఏర్పాటు చేసినప్పుడు నాటిన మొక్కలు ప్రస్తుతం వృక్షాలై విద్యార్థులకు చల్లటి నీడను అందిస్తున్నాయి. గడిచిన రెండేళ్లుగా విద్యాలయంలో పనిచేస్తున్న ప్రస్తుత ప్రిన్సిపల్ శ్రీనివాసరావు వేల సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి పచ్చని మొక్కలను తీసుకువచ్చి విద్యాలయంలో నాటించారు. అవి ప్రస్తుతం ఏపుగా పెరిగి విద్యాలయానికి అందాన్నిస్తున్నాయి. పాఠశాలలో సుమారు 500 బొప్పాయి హైబ్రిడ్ మొక్కలను నాటారు. అవి భూమికి మీటరు ఎత్తులో ఉండి గుత్తులుగా కాయలు కాస్తూ పలువురిని ఆశ్చర్యపరుస్తున్నాయి. విద్యాలయంలో ముఖద్వారం వద్ద, తరగతి గదులకు, భోజనశాల గదికి వెళ్లే రహదారుల్లో నాటిన అందమైన మొక్కలు ఏపుగా పెరుగుతూ పలువురిని ఆకట్టుకుంటున్నాయి. మునుముందు విద్యాలయంలో ఉన్న ఖాళీ స్థలాల్లో పచ్చని మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ రంగారావు, సహోపాధ్యాయులు, విద్యార్థులు చెబుతున్నారు. –సరుబుజ్జిలి, న్యూస్‌టుడే



నవోదయ విద్యాలయం ముఖద్వారం వద్ద దట్టంగా ఉన్న పచ్చని చెట్లు


భోజనశాలకు వెళ్లే రహదారిలో అందమైన పూల మొక్కలు

కేజీబీవీ ప్రత్యేకాధికారుల తీరుపై కలెక్టర్ ఆగ్రహం

వివరణ ఇచ్చేందుకు వస్తున్నా కలిసేందుకు నిరాకరణ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి చరవాణి వినియోగించడం, నిద్రపోవడం వంటి చర్యలపై పాల్పడిన అధికారులపై కలెక్టర్ కె.ధనంజయరెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సమీక్ష సమావేశంలో అధికారుల తీరుపై "కునుకు తీస్తాం, సినిమాలు చూస్తాం, ప్రేమ లేఖలు రాస్తాం" అనే శీర్షికన ఈనాడులో చిత్రవార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. అధికారుల చర్యలకు మండిపడ్డ కలెక్టర్ ఇప్పటికే సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి ప్రత్యేకాధికారులకు నోటీసులు జారీచేశారు. వివరణ ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వారిని కలిసేందుకు కలెక్టర్ నిరాకరిస్తున్నట్లు సమాచారం. వీరఘట్టాం, ఎచ్చెర్ల, భామిని, బూర్జ, హిరమండలం, ప్రత్యేకాధికారులు, కంచిలి ఇన్‌ఛార్జ్ ప్రత్యేకాధికారులకు నోటీసులు జారీ అయ్యాయి.



ఎండు కొమ్మలు కత్తిరింపుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొమ్మ కత్తిరింపు... ఆదాయం పెంపు...

- నూతన సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు
- ఐటీడీఏ-ఉద్యానవిభాగం సంయుక్త ప్రోత్సాహం
- 9375 మంది జీడిమామిడి గిరిజనులకు ప్రయోజనం



సీతంపేట, న్యూస్‌టుడే : జీడిమామిడి ముదురు తోటల్లో కొమ్మ కత్తిరింపులు చేపట్టి కార్యక్రమానికి ఐటీడీఏ శ్రీకారం చుట్టింది. ట్రైకార్ నిధులతో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి వారు అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహిస్తోంది. క్షేత్రస్థాయిలో వారికి శిక్షణ ఇచ్చి అధికగుబడులు సాధించేలా అవగాహన కల్పిస్తోంది. ఉద్యానవన తోటల పెంపకం వైపు గిరిజనులు దృష్టి సారించడంతో వారికి తగిన యాజమాన్య పద్ధతులను తెలియజేస్తే మరింత ఆదాయం పొందడానికి వీలు కలుగుతుందనే ఉద్దేశంతో అనేక రకాల సహాయాన్ని అందిస్తోంది.

ఉపయోగిస్తున్న నిధులు : రూ.3.75కోట్లు
లబ్ధి పొందే మండలాలు : సీతంపేట, భామిని, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెళియాపుట్టి, మందస, వీరఘట్టం, బూర్జ, పాలకొండ, ఎల్.ఎన్.పేట, సారవకోట
గుర్తించిన రైతులు : 9375
చేపట్టింది : 9375 ఎకరాల్లోని జీడితోటల్లో
ఉచితంగా అందిస్తున్న పరికరాలు: చేతి రంపాలు, కత్తెర, పెద్దరంపం, కాపర్ ఆక్సిక్లోరైడ్ పొడి(పౌడర్)

25 వేల ఎకరాలకు పైగానే...

జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల ఎకరాల వరకు జీడిమామిడి తోటలు ఉంటాయని భావిస్తున్నారు. గిరిజన ప్రాంతంలో సుమారు 25 వేల ఎకరాలకు పైగా జీడిమామిడి తోటలు ఉన్నాయని అంటున్నారు. గతంతో పోల్చితే జీడి తోటలు పెరుగుతున్నాయి. ఇలాంటి తరుణంలో ముదురు తోటల్లో ఇలా కొమ్మ కత్తిరింపులు చేపట్టుకోవడం ద్వారా గిరిజనులకు మంచి కలుగుతుందని భావించి ఈవిధంగా ప్రోత్సాహం ఇస్తున్నారు.

ఇలా చేస్తే...

బాగా ముదురు తోటల్లో ప్రతి రెండేళ్లకు ఒకసారి (జులై-ఆగస్టు నెలల్లో) కొమ్మ కత్తిరింపులు చేసుకోవాలి. భూమికి ఆనుకుని ఉన్నవి, కిందకు ఉన్న కొమ్మలను, ఎండు కొమ్మలను కత్తిరించుకోవాలి. చెట్లు ఏపుగా, గుండ్రంగా పెరిగేటట్లు చేసుకోవాలి. ఎండు కొమ్మలను, గజిబిజిగా ఉన్న కొమ్మలను, కాపు కాయని, గతంలో పూత వచ్చి పాడైన కొమ్మలను, ఎప్పుడు నీడన పెరిగే కొమ్మలను, వ్యాధి సోకిన కొమ్మలను కత్తించుకోవాలి. కత్తిరించిన భాగాలకు శిలీంద్రాలు సోకకుండా 10 శాతం బోర్డోపేస్టు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ పేస్టు పూయాలి. చిన్న కొమ్మలైతే కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఎకరాకు సుమారుగా 60 నుంచి 70 మొక్కలు నాటుకోవాలి.

ఇదీ ఉపయోగం...

దీని వల్ల తోటను శుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలకు తగినంత సూర్యరశ్మి, వెలుతురు, గాలి తగిలి చిన్నచిన్న కొమ్మలు ఎక్కువగా వచ్చి 25 నుంచి 30 శాతం దిగుబడి పెరుగుతుంది. చీడ పీడల నివారణతో పాటు వచ్చే పిక్కలు సైతం నాణ్యమైనవి వస్తాయి. ఒక్కో చెట్టుకు 7 నుంచి 8 కిలోల జీడిపిక్కలు వస్తాయి. యాజమాన్య పద్ధతులు పాటించకపోవడంతో ఎకరాకు 150 నుంచి 200 కిలోల లోపే దిగుబడులతో గిరిజనులు సరిపెట్టుకుంటున్నారు. కొమ్మ కత్తిరింపులు వల్ల దిగుబడులు పెరిగి ఆదాయం పెరుగుతుంది.

ఆదాయం పెంచాలనే ఉద్దేశంతోనే..



గిరిజనులు జీడితోటలు పెంచుతున్నా తగిన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడంతో దిగుబడులు తక్కువగానే పొందుతున్నారు. ఏవిధంగా కొమ్మ కత్తిరింపులు చేయాలో క్షేత్ర స్థాయిలో శిక్షణలు ఇచ్చి అవగాహన కల్పిస్తున్నాం. ఐటీడీఏ-ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో శివశంకర్ సూచనలతో ముందుకు సాగుతున్నాం. శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానవన అధికారులమంతా గ్రామాల్లో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి తెలియజేస్తున్నాం. జీడిమామిడిలో నెలవారీగా పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, ఇతర వివరాలు తెలియజేస్తున్నాం. ఈకార్యక్రమానికి మంచి స్పందన వస్తోంది. గిరిజనులకు మేలు కలుగుతుంది.

-రమేష్‌బాబు, ప్రాజెక్టు ఉద్యానవన అధికారి(పీహెచ్‌వో), సీతంపేట.

క్షేత్ర స్థాయిలో అవగాహన..శిక్షణ.

ప్రస్తుతం కొమ్మ కత్తిరింపులపై గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మొత్తం 65 రైతు సదస్సులు పెట్టాలని నిర్ణయించి శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. ఏవిధంగా కొమ్మలు కత్తిరించాలని, ఎలా మందులు వాడాలి, దిగుబడులు పెంచుకునేందుకు ఏమి చేయాలి తదితర విషయాలపై క్షేత్ర స్థాయిలో గిరిజనులకు తెలియజేస్తున్నారు. ఉద్యానవన, వ్యవసాయశాఖ, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు శిక్షణ ఇస్తున్నారు. జీడిమామిడి తోటల్లోకి వెళ్లి కొమ్మ కత్తిరింపులు దగ్గరుండి జరిపించి తెలియజేస్తున్నారు.

జీడిమామిడి కొమ్మల కత్తిరింపుపై గిరిజన రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం(దాచిన చిత్రం) →



వనితలు.. వాహనాలపై షికార్లు

● జిల్లాలో జోరందుకున్న ద్విచక్ర, కార్ల వినియోగం ● రవాణా శాఖలో పెరుగుతున్న లైసెన్స్‌దారులు

న్యూస్‌టుడే-గుజరాతీపేట(శ్రీకాకుళం)

పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్న మహిళలు నేడు వాహన రంగంలో వెనకడుగు వేయడం లేదు. తేలికపాటి స్కూటీ వాహనం నుంచి బుల్లెట్ వరకు రోడ్లపై దర్జాగా షికారు చేస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. దశాబ్ద కాలం కిందట మోటారు సైకిల్ నడపాలంటే భయపడే మహిళ నేడు ధైర్యంగా రోడ్లపై వాహనంపై పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లడం, ఇంటికి అవసరమైన సామగ్రిని తీసుకురావడం, పేరంటానికి, వివాహ శుభకార్యాలకు చక్కగా వెళ్లి వస్తున్నారు. ఇంట్లో భర్తకు చేదోడు వాదోడుగా నిలుస్తూ ఏ పని అయినా నేనున్నాని అభయం ఇస్తూ ద్విచక్ర వాహనాలు, కార్లపై వెళ్లి చకచకా పనులు ముగించుకొని చటుక్కున వస్తున్నారు.

● **ప్రస్తుత పోటీ ప్రపంచంలో:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో భార్యాభర్తలు ఇద్దరూ కష్టపడి సంపాదించాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఒకప్పుడు వంటింటికే పరిమితమైన ఇల్లాల్లు నేడు చిన్నా పెద్దా ఏదో ఒక పని చేస్తూ ఇళ్లు నడవడానికి సహకరిస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని రోజులు ఆటోరిక్షాలో, కాలి నడకన, బస్సు తదితర రవాణా మార్గాల ద్వారా వెళ్లి వచ్చే మహిళల కష్టం చూసి కుటుంబ పెద్దలు, భర్త ఏదో ఒక వాహనం కొని ఇచ్చి వచ్చిన జీతం నుంచి వాయిదా పద్ధతిన అప్పు చెల్లించేందుకు సుముఖత వ్యక్తం చేస్తుండటంతో కష్టించి విధులకు వెళ్లే మహిళలు నేడు ఎంచక్కా సొంత వాహనంపై ధీమాగా ఎంతో గౌరవంగా విధులకు వెళ్తూ కుటుంబాన్ని నెట్టుకు రావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.

● **వాయిదాల పద్ధతితో పెరుగుతున్న కొనుగోళ్లు:** వాహనాలు వాయిదా పద్ధతిపై సరఫరా చేసేందుకు వివిధ ద్విచక్ర వాహనాల కంపెనీలు ముందుకు రావడంతో కొంత మంది తమకు నెలవారీ చేతికి అందే జీతంతో సరిపోల్చుకొని, ప్రస్తుతం నెలవారీ నిత్యం రవాణా ఛార్జీల వ్యయం బేరీజు వేసుకొని వాహనాల రుణమేళాలు జరిగే ప్రాంతాలకు వెళ్లి వారికున్న బడ్జెట్‌లో ఏ వాహనం వస్తుందో తెలుసుకొని ఇంట్లో వారిని ఒప్పించి కొనుగోలు చేస్తున్నారు. మొదటిగా కొంత డౌన్ పేమెంట్ చెల్లించి వాహనం ఇంటికి తీసుకువెళ్తున్నారు. నెలవారీ చెల్లించాల్సిన వాయిదా మొత్తం సంబంధిత కంపెనీలకు చెల్లిస్తూ రెండేళ్లలో రుణం తీరిపోయేలా చూసుకుంటున్నారు. ఇంట్లో సొంత వాహనం ఉండటంతో ఏ సమయంలో ఏం కావాలన్నా నిర్భంగా వెళ్లి పనిముగించుకుని తిరిగివస్తున్నారు.

జిల్లాలో పరిస్థితి:

జిల్లాలో గత అయిదేళ్ల నుంచి మహిళల్లో వాహన వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా యువతులు ఎక్కువగా వాహనాలు నడపడంలో పోటీ పడుతున్నారు. జిల్లాలో శ్రీకాకుళం ప్రధాన కార్యాలయంతో పాటు ఇచ్ఛాపురం, టెక్కలి, పలాస, పాలకొండలలోాటారు ఇన్స్‌పెక్టర్ల కార్యాలయాలు ఉన్నాయి. వీటిన్నంటిలో రోజుకి 150 వరకు ద్విచక్ర వాహనాలు నడిపేందుకు ఎల్.ఎల్.ఆర్. లైసెన్స్‌ల కోసం వస్తుంటారు. వీరిలో 40 నుంచి 50 వరకు మహిళలు ఉంటున్నారంటే జిల్లాలో మహిళల వాహన వినియోగం ఇట్టే అర్థం అవుతోంది.

● తీసుకోవాల్సిన జాగ్రత్తలివి: ● యువతులు వాహనం నడిపే సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలి. వారికి ఉన్న చున్నీలు వదిలేసి వాహనం ఉత్సాహంగా వేగంగా నడపడం వల్ల చున్నీలు ఎగిరి పక్కనే వస్తున్న వాహనం లేదా ఆయా వాహనాలపై కూర్చున్నవారికి తగిలి వాహనం నడిపే యువతి కిందపడిపోతున్నారు. ● వైద్య విద్య, నర్సింగ్, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్, ఇంటర్, డిగ్రీ, వృత్తి విద్య కళాశాలల్లో చదువుకుంటున్న యువతులు మితిమీరిన వేగంతో వెళ్తూ కొన్ని సార్లు వాహనం అదుపు తప్పి ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ● ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వారితో పాటు వెనుక కూర్చొనేవారు కూడా తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలి. రోడ్డు ప్రమాదాల్లో శిరస్త్రాణం ఉన్న వారు ప్రమాదాల బారిన పడినప్పటికీ ప్రాణాపాయం నుంచి తప్పించుకోగలుగుతారు. ● వాహనంపై పిల్లలను ముందు భాగంలో, వెనక సీటుపై కూర్చుండబెట్టి నడిపే మహిళలు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. వాహనం స్పీడ్‌గా వెళ్తున్న సమయంలో హ్యాండిల్ ఏ మాత్రం కదిపినా లేదా బ్రేక్‌లు వేయడానికి పిల్లలు ప్రయత్నించేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అటువంటి సందర్భాల్లో తల్లి, పిల్లలు గాయాలకు గురయ్యే అవకాశం ఉంది. ● చీర అంచులు వాహన చక్రంలో ఇరుక్కొని చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనంలో కూర్చొనే సమయంలోనే చీర అంచులు జాగ్రత్తగా సరిచూసుకొని వాహనం నడపాలి.


18 ఏళ్లు నిండిన వారికి లైసెన్స్ తప్పనిసరి



18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. లేదంటే వారు చట్టపరమైన శిక్షకు అర్హులు. వాహనం నడిపేటప్పుడు శిరస్త్రాణం తప్పనిసరి. ముఖ్యంగా జాతీయ రహదారులపై వాహనం నడిపే యువతులు, మహిళలు అతి జాగ్రత్తగా ఎదుట వాహనాల రాకపోకలు గమనిస్తూ(డిఫెన్స్ డ్రైవింగ్) ఉండాలి. లేదంటే మనం ఎంత జాగ్రత్తగా వాహనం నడుపుతున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా యువతులు వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలు జరిగి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకునేవారు అవుతారు. మితిమీరిన వేగం తగదు. కారు నడిపేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించి పైన సూచించిన విషయాలన్నీ తప్పనిసరిగా పాటించాలి.

- సీహెచ్.శ్రీదేవి, డి.టి.సి.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ప్రస్తుతం మహిళల్లో వాహన వినియోగం బాగా పెరిగింది ఇది ఆహ్వానించతగ్గది. వాహనం నడపడానికి సిద్ధపడే వారు క్షుణ్ణంగా డ్రైవింగ్ నేర్చుకొని లైసెన్స్ పొంది ఉండాలి. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలి. లేదంటే జాతీయ రహదారులపై ప్రయాణించేటపుడు ఇబ్బందిపడేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే వెళ్లాలి. ప్రస్తుత తమ పరిశీలనలో కళాశాలల విద్యార్థినులు ముగ్గురు కూడా కూర్చొని వెళ్తున్నారు. ఇది మంచిది కాదు. వాహనం నడిపే వారు తమ చున్నీలు, చీర కొంగులు జాగ్రత్తగా ఉంచుకోవాలి. లేదంటే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.

- పి.అమృత, సహాయ మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్

ఆదిత్య దర్శనం

● అరసవల్లి శ్రీ సూర్యనారాయణస్వామికి శుక్రవారం వేకువజామున 5 గంటలకు సుప్రభాతసేవ అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు. ● 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం. ● 7.30 నుంచి 11.30 గంటల వరకు అర్జితసేవలు. ● 8 నుంచి ఒంటిగంట వరకు సూర్యనమస్కార సేవ.● స్వామి క్షేత్రపాలకులైన భువనేశ్వరీ సహిత రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, క్షీరాభిషేకం. ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు చంద్రునికి ప్రత్యేక పూజలు, అర్చనలు. ●మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం. ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజభోగం.●మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ. ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహాహారతి. ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, అరసవల్లి

శ్రీకూర్మం దేవస్థానంలో పూజలు

● ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం, ●మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం, ● సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశసనం. ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

– గార, న్యూస్‌టుడే

శ్రీముఖలింగేశ్వర దర్శనం

శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలకు సుప్రభాత సేవ. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం. ఆ సమయంలో శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా శివపంచాయతన ఉన్న వారాహీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్నభోగం. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు కవాటబంధనం. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం. 5.30 గంటలకు నీరాజనం. సాయంత్రం 6 గంటల నుంచి లలితా సహస్ర నామ స్తోత్ర పారాయణం, క్షీరాన్నభోగం, మంత్రపుష్పం. రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

–న్యూస్‌టుడే(శ్రీముఖలింగం), జలుమూరు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా.5:00 రా.11:00)
- ★ ఆయుష్ (ఉ.6:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30,11:30)
- ★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ - (ఉ.8:30, మ.1:00, సా.6:00, రా.8:30)
- ★ డా. ఈటీవీ – (ఉ.9:00, 11.00, మ.3:30, రా.7:30)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.9:30)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
- ★ ఆరోగ్యమస్తు - (ఉ.10:30, మ.1:30, 3:00, రా.9:00)
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హోమియో - (మ.2:00, రా.7:00)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ.2:30, సా.4:00, రా.9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్లాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఎస్వీబీసీ: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి టీవీ: **ఉదయం:** 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO: ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టిల్స్, మధ్యాహ్నం: 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, రాత్రి: 09-00 కుంగ్ ఫూ పాండా 2.

రైతేరాజు

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. పత్తిలో రసంపీల్చు పురుగులు - సమగ్ర నివారణ
2. పాలకూర సాగులో మెలకువలు
3. చెరకును ఆశించే తెగుళ్లు - యాజమాన్య పద్ధతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

ఈటీవీ ఆంధ్ర ప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. అనంత రైతులను దెబ్బతీసిన నాసిరకం మొక్కజొన్న విత్తనాలు
2. గుంటూరు జిల్లాలో సామూహిక ఎలుకల నిర్మూలన సదస్సుల ద్వారా అవగాహన

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.


కట్టె జనుము పైరు

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.


లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

ప్రతిభ

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కొలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరోజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకనాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్తుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేదారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మనిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేద్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేద్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీబ్ ఉల్ అఖ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరసు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేద్కర్

44. 1901 లో కోరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుఠాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేద్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేద్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేద్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరోజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
a) Maharashtra b) Gujarat
c) Rajasthan d) Karnataka

2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
a) Gujarat b) Haryana
c) Madhya Pradesh d) Punjab

3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
a) Union Bank of India
b) Central Bank of India
c) United Bank of India d) IDBI Bank

4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
a) Canada b) USA
c) Australia d) Russia

5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
a) Mumbai b) Allahabad
c) New Delhi d) Kolkata

6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
a) Silk Lyptonn b) Silk Fibroin
c) Silk Ranyon d) Silk Tinyton

7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
a) Diphtheria b) Tuberculosis
c) Diarrhoea d) Tetanus

8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



a) Gaitri Issar Kumar
b) Ajit Vinayak Gupte
c) Reenat Sandhu
d) Ranjan Deepak

9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
a) 56 b) 78 c) 104 d) 146

10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
a) Sumedha Puri b) Anandita Razdan
c) Koel Agrahari d) Neeru Chadha

11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
a) South Africa b) Chile
c) Namibia d) Egypt

12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
a) $ 70 million b) $110 million
c) $150 million d) $230 million

13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



a) Radha Menon b) Aprajita Sehgal
c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
a) Indian Space Research Organisation (ISRO)
b) Japan Aerospace Exploration Agency (JAXA)
c) National Aeronautics and Space Administration (NASA)
d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
a) 34th b) 46th c) 57th d) 75th

15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
a) Japan b) USA
c) Indonesia d) India

16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



a) Uganda
b) Canada
c) Australia d) Israel

17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
a) Rs.20,000 b) Rs.50,000
c) Rs.1,00,000 d) Rs.2,50,000

18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
a) 2020 b) 2025 c) 2030 d) 2050

19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
a) Belarus b) Switzerland
c) Russia d) USA

20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
a) Kochi b) Palakkad
c) Udupi d) Mangalore

21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
a) GAGAN b) NavIC
c) Galileo d) None of the above

22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
a) Japan b) Germany
c) USA d) China

23. Recently P.N.Bhagwati passed away. He was the:
a) Former Chief Election Commissioner of India
b) Former Chief Justice of India
c) Former Indian cricket test team captain
d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
a) Tamil Nadu b) West Bengal
c) Uttar Pradesh d) Madhya Pradesh

25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the ''National Mission on Cultural Mapping of India' at:
a) Mathura, Uttar Pradesh
b) Chitradurga, Karnataka
c) Tiruchirapalli, Tamil Nadu
d) Kurnool, Andhra Pradesh

26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
a) 50 b) 149 c) 100 d) 500

27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
a) Kolkata Metro b) Hyderabad Metro
c) Kochi Metro d) Delhi Metro

28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
a) Tapi b) Krishna
c) Narmada d) Godavari

29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
a) Karnataka b) Assam
c) Gujarat d) Rajasthan

30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
a) Liquid oxygen (LOX)
b) Refined kerosene (Isrosene)
c) Solid lithium (SLM)
d) Both (a) and (b)

31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
a) Prarthana Thombare and Kotomi Takahata
b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
c) Prarthana Thombare and Yu-Yun Li
d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
a) Tamil Nadu b) West Bengal
c) Goa d) Karnataka

33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
a) Israel and Egypt b) Israel and Syria
c) Israel and Libya d) Israel and Jordon

34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
a) Mysore Palace b) Taj Mahal Palace
c) Nizam Palace
d) Raja Maharanjith Singh Palace

35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
a) USA b) South Africa
c) Switzerland d) Norway

36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
a) 80 b) 10 c) 50 d) 40

37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
a) 30 b) 25 c) 20 d) 15

38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
a) FDI reforms
b) Ease of doing business
c) Scaling up physical infrastructure and competitive federalism
d) All of the above

39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
a) India b) England
c) Pakistan d) South Africa

40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
a) Sai Praneeth b) Son Wan Ho
c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

హాయ్! బుజ్జీ!!

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!



శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటీ, కుర్చీ పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- **తోట తిరుపతిరావు,** *విశాఖపట్నం*



తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- **మంగళపెల్లి కొమురయ్య,** *తొర్రూరు*

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- **ఎం. నాగభూషణం,** *మహబూబ్‌నగర్*

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.



- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.

మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి

- **అబ్దుల్ కలాం**

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW SUNUNU SWASH SUB.

ఐదు తేడాలు కనుక్కోండి



జవాబులు: **చిలిపిప్రశ్న:** నేలపైన! **సరదా వాక్యాలు :** 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు **ఒక్కటి చాలు:** 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత **ఐదు తేడాలు కనుక్కోండి:** ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- **ఆర్. టీనా శ్రీభవిష్య,** *విజయనగరం*

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- **బి. రాజేశ్వర్,** *పాన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** *నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త

చినుకు వచ్చే.. చింత తీరే..



సైరిగాంలో పచ్చదనంతో..



పెద్దపాడులో నాట్లు వేసే వేళ..

వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా సాగు పనులు ఆశించినంత కాలేదు. నారు ముదిరిపోతుందని, అరకొర నీటి వసతితో సాగు చేసిన పైరు ఎండిపోయే దశలో ఉందని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఇటీవల కురుస్తున్న వర్షాలు ఊరటనిచ్చాయి. ఈక్రమంలో పొలాల్లో సందడి మొదలైంది. నారుమళ్లు మురుస్తున్న.. పైరు పరవశించిన దృశ్యాలను 'ఈనాడు' చిత్రీకరించింది.

–ఈనాడు, శ్రీకాకుళం

కొట్టుకుపోయిన రహదారి..

బత్తిలి(భామిని గ్రామీణం), న్యూస్‌టుడే: భామిని మండలం బత్తిలి మేజరు పంచాయతీకి సమీపంలో ఒడిశాకు చెందిన రాయగడ్ జిల్లా గుణుపూర్ బ్లాక్ జగన్నాధపురం సమీపంలోని బల్లగెడ్డ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక(డైవర్షన్) కొట్టుకుపోయింది. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఈగెడ్డ మీదుగా భారీగా వరద నీరు ప్రవహించడంతో డైవర్షన్ కొట్టుకుపోయి రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలిగింది. పక్కనే గల పాత వంతెన మీదుగా కాలినడకన, ద్విచక్ర వాహనాలు వంటివి వెళుతున్నా బస్సులు, ఇతర పెద్ద వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగడంతో ఆంధ్రా-ఒడిశా మధ్య రాకపోకలకు బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం వరకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో ఇరు రాష్ట్రాలకు చెందిన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీన్ని సరిచేసే ప్రయత్నాలను అధికారులు చేపట్టారు.



బత్తిలి-జగన్నాధపురం(ఒడిశా) మధ్య ఉన్న బల్లగెడ్డపై కొట్టుకుపోయిన మార్గం

పోటెత్తిన తంపర.. నీటమునిగిన పంటపొలాలు

కంబర(వీరఘట్టంగ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని కంబరగ్రామంలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షానికి తంపర పోటెత్తింది. ఈ ప్రభావంతో సమీపంలో ఉన్న పంటపొలాలు నీటమునిగాయి. ఒకటి రెండు రోజులు ఇదే పరిస్థితి ఉంటే పైరు కుళ్లిపోతుందని, మరోసారి ఉబాలు చేసుకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది వర్షాలు అధికంగా కురిస్తే తమకు ఇదే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి నుంచి తమను గట్టెక్కించాలని వారు కోరుతున్నారు.



కంబరలో పొంగిన తంపర



నీటమునిగిన పంటపొలాలు

దస్త్రాల నిర్వహణలో లోపాలు సరిచేయండి



మాట్లాడుతున్న సీఆర్‌డీపీ కార్యాలయం చీఫ్ అకౌంటెంట్ అధికారి నాగమహేశ్వరరావు

పొన్నాడ(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే: జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో నిర్వహించిన పనులు, వాటికి సంబంధించిన దస్త్రాలను గురువారం ఆ పథకం సీఆర్‌డీపీ కార్యాలయం చీఫ్ అకౌంటెంట్ అధికారి నాగమహేశ్వరరావు పరిశీలించారు. ముందుగా ఉపాధిహామీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించిన పనుల సమాచారం, దస్త్రాలను పరిశీలించారు. అనంతరం మండలంలో పొన్నాడలో నిర్వహించిన నీటి కుంటలు , చెరువు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయలో ఉపాధిహామీ వేతనదారులతో సమావేశం నిర్వహించారు. దస్త్రాల నిర్వహణలో కొన్ని లోపాలను గుర్తించి వాటిని సరిచేయాలని సిబ్బంది సూచించారు. వేతనదారులు తాము చేసిన పనికి సంబంధించి వేతనాల పే స్లిప్‌లు వచ్చేలా, పోస్టాఫీసుల ద్వారా వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక స్పందన సంస్థ అధ్యక్షుడు పంచిరెడ్డి కృష్ణారావు డ్వాక్రా సంఘాలకు సంబంధించి సంఘం నిర్వహణకు ఉపాధిహామీ పథకం ద్వారా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ పంచాది రాధ, నారాయణపురం కుడికాలవు ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు పంచిరెడ్డి సత్యనారాయణ, ఏపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

స్పందించారు.. పనులు చేపట్టారు

ఈనాడు కథనానికి స్పందన

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: లుకులాం-కొమనాపల్లి రహదారి మార్గంలో ఇటీవల నిర్మించిన జల్లువానిపేట-చోడవరం రహదారిపై 'జల్లులకు చిల్లులు పడిందట' అనే శీర్షికతో ఇటీవల ప్రచురించిన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. జల్లువానిపేట సమీపంలో మూర్తిరాజు కాలువ వంతెన దగ్గర, మూర్తిరాజు కాలువ పొడవునా, ఉర్లాం సమీపంలో రహదారికి ఇరువైపులా కుంగిన అంచులను సరిచేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా అంచులు కుంగిన చోట్ల పటిష్టపరిచేందుకు రోలరుతో చదును చేసి మట్టివేసి పనులు చేపట్టారు.



మూర్తిరాజు కాలువ సమీపంలో మట్టితో అంచులు సరిచేస్తున్న దృశ్యం

జీవో 64ను రద్దు చేయాలి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే : జి.వో 64ను రద్దు చేయాలని కోరుతూ ఎచ్చెర్లలోని ఎర్రంన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధాన గేటు ముందు నినాదాలు చేస్తూ ఫ్లెక్సీలు ప్రదర్శించారు. అనంతరం ఎచ్చెర్ల కూడలి వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జి.వో 64ను అమలు చేయడం వల్ల విద్యార్థులు భవిష్యత్తుకు నష్టం కలుగుతుందని, ఐసీఏఆర్ గుర్తింపు లేకపోవడం వల్ల నకిలీ విద్యాసంస్థలు, నకిలీ ధ్రువపత్రాలతో మోసం చేసే అవకాశం ఉందన్నారు. దీని వల్ల వ్యవసాయ విద్య, వ్యవసాయరంగం ప్రమాదంలో పడి పోతుందని వారంతా ఆందోళన వ్యక్తం చేశారు. 16-1ఏ సవరణతో కూడిన పాత గజిట్‌నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, వ్యవసాయ మంత్రికి వినతిపత్రం అందజేస్తామన్నారు.



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

13న జిల్లాస్థాయి చదరంగ పోటీలు

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే : టెక్కలిలో ఈనెల 13న ఉదయం తొమ్మిది గంటలకు జిల్లాస్థాయి చదరంగ పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు చదరంగం అసోసియేషన్ కార్యదర్శి బి.భీమారావు ప్రకటనలో తెలిపారు. పాఠశాల, ఓపెన్ విభాగాల్లో నిర్వహించే ఈ పోటీలకు ఆసక్తిగల వారు హాజరుకావాలని కోరారు. విజేతలకు మూడు వేల రూపాయల నగదు బహుమతి అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 99125 59735 సంప్రదించాలన్నారు.